


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 190 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 07 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# షేక్ హసీనా మీద అతి పెద్ద కుట్ర

# భారత హెచ్చరికలు భేఖాతర్!



**అక్షర విజేత ఢిల్లీ :** భారత్ పొరుగుదేశం బంగ్లాదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత్ బంగ్లాదేశ్ ల మధ్య ఎంతో సాన్నిహిత్యం ఉంది. ఇపుడు జరుగుతున్న పరిణామాలు దానిని దెబ్బ తీసేలా ఉన్నాయని అంటున్నారు. మరో వైపు చూస్తే పదిహేనేళ్ళ పాటు ప్రధానిగా ఆ దేశాన్ని ఏలిన పవర్ ఫుల్ విమెన్ లీడర్ షేక్ హసీనా సడెన్ గా గద్దె దిగి రాజీనామా చేసి వెళ్ళిపోయారు.

ఇది నిజంగా అత్యంత అవమానకరంగా సాగింది. అయితే దీని వెనక ఉన్నది సైనిక కుట్ర అని అంటున్నారు. ఆమె నమ్మిన ఆర్మీ చీఫ్ వే మోసం చేసి వెన్నుపోటు పొడిచారు అని అంటున్నారు. దాంతో చివరికి ఆమె అత్యంత విషాదకరమైన పరిస్థితుల్లో తన పదవిని వదులుకోవడం కాదు భారత్ కి రక్షణ కోసం పారిపోయి వచ్చారన్న అప్రతిష్టను మూటకట్టుకున్నారు. ఇంతకీ ఆమెను వెన్నుపోటు పొడిచిన ఆ ఆర్మీ చీఫ్ ఎవరు అంటే వకార్ ఉజ్ జమాన్ అని అంటున్నారు. చిత్రమేంటి అంటే ఆయనను స్వయంగా ఏరి కోరి షేక్ హసీనా ఈ ఏడాది జూన్ 23న ఆర్మీ చీఫ్ గా చేశారు. ఈ విషయం షేక్ హసీనాను భారత్ హెచ్చరించింది. జమాన్ అన్న వ్యక్తి చైనా దేశానికి అనుకూలమైన వారు అని కూడా భారత్ హసీనాను అలెర్ట్ చేసింది అని అంటున్నారు. అందువల్ల ఆయనతో జాగ్రత్తగా ఉండాలని భారత జాతీయ భద్రతా దళ అధికారులు హసీనాను హెచ్చరించారని అంటున్నారు. అయినా షేక్ హసీనా ఆయనను నమ్మారు. ఆయనను ఆర్మీ చీఫ్ గా నియమించి చివరికి తన పదవికీ తన ప్రతిష్టకు ఎసరు తెచ్చుకున్నారని అలాగే బంగ్లాదేశ్ లో ప్రజా ప్రభుత్వం కుప్పకూలడానికి కూడా ఆయన నియామకమే కారణం అయింది అని అంటున్నారు. బంగ్లాదేశ్ లో ఆందోళనలు జరుగుతూంటే ఆర్మీ వాటిని అణచవేయగలిగి కూడా చాలా చోట్ల చేష్టలుడిగి చూసిందని అంటున్నారు. అంతే కాదు ఆందోళనకారులకు అండదండలు అందించారు అని అంటున్నారు.

పెద్ద ఎత్తున ఎగిసిపడిన ఎన్నో ఉద్యమాలను ఆర్మీ అణచివేసింది. కానీ బంగ్లాదేశ్ లో మాత్రం ఒక పద్ధతి ప్రకారం ఉద్యమాలు జరిగాయని వాటిని ఆర్మీ వెనక ఉండి ఎగదోసింది అని అంటున్నారు. జమాన్ విషయంలో మరో అనుమానం ఏంటి అంటే ఆయన షేక్ హసీనా దేశం విడిచి పోగానే మొత్తం దేశాన్ని తన చేతుల్లోకి తీసుకున్నారు. అంతే కాదు షేక్ హసీనాకు ఆమె పార్టీకి రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న మాజీ ప్రధాని ఖలీదా జియాను జైలు నుంచి బయటకు రప్పి ంచారు. ఈ మేరకు దేశ అధ్యక్షుడు మహ మ్మద్ షహబుద్దీన్ ఆదేశాలు జారీ చేసేలా చూసారని అంటున్నారు. పక్కా ప్లాన్ తోనే షేక్ హసీనా మీద కుట్ర జరిగింది అని అం టున్నారు. కానీ ఆమె అనుకున్నది వేరేగా అ యింది. ఇక ఈ జమాన్ విషయానికి వస్తే ఆయన మిలటరీ జీవితానికి నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ గా వ్యవహరించిన అనుభవం ఉంది. బంగ్లా ఆర్మీని పూర్తి స్థాయిలో ఆధునీకరించిన అధికారిగా ఆయనకు పేరుంది. అందుకే ఆయనకు ఆర్మీ చీఫ్ పదవిని కట్టబెట్టారు.

## అమ్మాయిపల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న

**– మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి**



**అక్షర విజేత చిన్నంబావి :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో స్వచ్ఛధనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో తిరుగుతు పరిసరాల ను శుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మండలంలోని అమ్మాయిపల్లి గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేస్తూ పిచ్చి మొక్కలను తీసియడం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసివేయడం వంటి కార్యక్రమాలను చేయడం జరిగినది.అలాగే ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంతో పాటు గ్రామపంచాయతీ నందు రెగ్యులర్ గా శానిటేషన్ పనులు,ప్లానిటేషన్ పనులు పూర్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో చిన్నంబావి మండల స్పెషల్ ఆఫీసర్ రఘునాథ్ రెడ్డి,ఎంపీడీఓ రమణ రావు,మండల పరిషత్ ఆఫీసర్ రామస్వామి,అమ్మాయి పల్లి ప్రోగ్రాం ఆఫీసర్ హసీనా బేగం,స్థానిక పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర,స్థానిక అంగన్వాడీ టీచర్ సుధారాణి,మరియు ఆశా వర్కర్లు మన్నెమ్మ,పారిశుధ్య కార్మికులు మునిస్వామి పాల్గొని స్వచ్ఛదనం – పచ్చదనం ప్రోగ్రామును విజయవంతం చేయడమైనది.

## విద్యుత్ షాక్ తగిలి బర్రె మృతి

**అక్షర విజేత కొండపాక :** విద్యుత్ షాక్ తగిలి బర్రె మృతి చెందిన ఘటన మండల పరిధిలో ని బందారం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన దుబ్బాల యదయ్యా బర్రెలు మేపుతు ఒడగా ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ శాఖకు గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు సుమారు 70000 నష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు



## ఆత్మీయ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య



**అక్షర విజేత మెట్రో న్యూస్ :** పెద్ద కోమటిపల్లి గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కుల రాజయ్య యాదవ్ అనారోగ్యంతో మరణించగా వారి భౌతిక దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్న లిమాజీ జడ్పిటిసి జోరుక సదయ్య.

## పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత మహబూబాబాద్ ప్రతినిధి**
ఆచార్య కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొత్త పెల్లి జయశంకర్ చిత్ర పటానికి మహబూబాబాద్ జిల్లా

## నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**– నార్కోటిక్ జగిలాం తో జిల్లా కేంద్రంలో తనిఖీలు**
**–మహబూబాబాద్ టౌన్ సీఐ, పెండ్యాల దేవేందర్**





**అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు పార్సెల్ ఆఫీసులు,కిరాణా షాపులలో, రైల్వేస్టేషన్స్, బస్సు స్టాండ్, అనుమానిత ఇండ్లలో నిషేధిత పదార్థాలు గుర్తించడానికి పట్టణ పోలీస్ తనిఖీలు నిర్వహించారు.నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జగిలాం తో డాగ్ స్క్వాడ్ బృందం తో మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ సిబ్బందితో కలిసి పలు పార్సెల్ ఆఫీసులు,కిరణ షాప్, రైల్వేస్టేషన్, బస్సు స్టాండ్,మొదలగు ప్రాంతల్లో మరియు కొన్ని అనుమానిత ఇండ్లలో తనిఖీలు చేపట్టడం జరిగింది.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లోనైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు.

# ఘనంగా జయశంకర్ జయంతి

**-గౌతమి మాడల్ స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి**



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:** మరికల్: 1969 లో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు ఆచార్య కొత్తపల్లి జయశంకర్, ఈయన జయంతి సందర్బంగా మంగళవారం గౌతమ్ మోడల్ హై స్కూల్ యందు అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం కరెస్పాండంట్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో విధాలుగా కృషిచేసిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని వారు గుర్తు చేశారు, వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు కోరుకున్న బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించే విదంగా యువత ప్రాతినిధ్య వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# నల్లజర్ల పి.హెచ్.సీ ని సందర్శించిన జిల్లా వైద్యారోగ్య శాఖ తనిఖీ బృందం



**అక్షరవిజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల మండలం నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తనిఖీ బృందం మంగళవారం సందర్శించింది. ఈ సందర్భంగా పి.హెచ్.సీ పరిధిలోని అన్ని గ్రామాల ఏ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలతో బృందం ప్రత్యేకించి సమావేశమైంది. గ్రామాల్లో చేస్తున్నా ఆరోగ్య సేవలు గురించి ఆరా తీస్తూ ప్రతీ ఒక్కరినీ పలు ఆరోగ్య అంశాలపై ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు గురించి పలువురు మహిళలను, గర్భిణీ స్త్రీలను అడిగి తెలుసుకున్నారు. రక్త హీనత వున్నా కిశోర బాలికలు, గర్భిణీలకు అందుతున్న సేవల స్వయంగా పర్యవేక్షించారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి పరిధిలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల తీరుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తనిఖీ బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కె.సంధ్యారాణీ, జిల్లా డేటా మేనేజర్ ఎస్.రామకృష్ణ, ఆశా డి.సీ.ఎం ఎం.అర్జునరావు, నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ తెల్లం గంగాధరరావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పలివెల ప్రసాదరావు, పి.హెచ్.ఎన్ సానం రాధాకుమారి, హెచ్.వీ అన్నమ్మ, పర్యవేక్షకులు సత్యనారాయణ, వైద్య ఉద్యోగులు సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ పాల్గొన్నారు.

# తల్లిపాలే శిశువుకు ఆరోగ్యం...

**-తల్లిపాల వారోత్సవాలు**



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మూడవ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మక్తల్ ప్రాజెక్టు అధికారి సి.డి.పి.ఓ సరోజినీ మేడం ఆధ్వర్యంలో అక్షర అభ్యాసం మరియు తల్లిపాల విశిష్టత గురించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అరవింద్, మరికల్ గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఐ సి డి ఎస్ మరికల్ మండల సూపర్వైజర్ మహేశ్వరి, మరికల్ అంగన్వాడి టీచర్స్ భారతమ్మ, పుష్ప, బాలమణి, శైలజ, హైమావతి, చంద్రకళ, లక్ష్మమ్మ, సుమిత్ర, బాలమ్మ, ఆయాలు విద్యార్థులు, తల్లిదండ్రులు గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

- పంచాయతీల్లో పైసలు లేక, అస్థవ్యస్తంగా మారిన పాలన
- ఖాళీ అయిన గ్రామపంచాయతీ అకౌంట్లు
- ఆగిన 15వ ఆర్థిక సంఘం నిధులు
- ఏడాదిగా అందని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ పైసలు
- శానిటేషన్ పనులకు తిప్పలు పడుతున్న ఆఫీసర్లు



**అక్షర విజేత / మరికల్:** ఇటు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి, అటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు రాకపోవడంతో పల్లెల్లో పాలన పడకేసింది. ఫిబ్రవరి 4న సర్పంచుల పదవీకాలం ముగియగా, జెడ్పిటిసిలు ఎంపి టిసిల పదవీకాలం కూడా పూర్తయింది. దీంతో పంచాయతీల బాధ్యతలను స్పెషల్ ఆఫీసర్లకు అప్పగించారు. పల్లెల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో కలెక్టర్లు అన్ని గ్రామాలు, పట్టణాల్లో పిలుపునిచ్చారు. కానీ ఖర్చు చేద్దామంటే నయా పైస లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామపంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన నిధులు, ఏడాదిగా 15 ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన ఆగిపోయాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం ఆపివేసింది. కేంద్రం నుంచి డైరెక్ట్ గా గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ కావలసిన నిధులను గత ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో విడుదల చేసింది, కానీ కేంద్రం నుంచి వచ్చిన నిదులతో పాటు ఎస్ ఎఫ్ సి నిధులను సైతం గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఊడ్చేసింది. దీంతో ఇప్పుడు పైసలు లేక గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారుల పాలన అడుగు కూడా ముందుకు పడడం లేదు. మెయింటనెన్స్ కోసం మేజర్ గ్రామపంచాయతీలకు నెలకు రూ. 2.50 లక్షలు. మైనర్ గ్రామపంచాయతీలకు రూ. 1.50 లక్షల ఖర్చు అవసరం అవుతుంది. ప్రస్తుతం గ్రామపంచాయతీ ఖాతాల్లో చిల్లి గవ్వ లేకపోవడంతో బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు దోమల నివారణ, మురుగు కాలువల క్లీనింగ్, మంచినీళ్ల ట్యాంకులు, బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉంటుంది. అలాగే గ్రామాల్లో వీధిలైట్లు కాలిపోతే వాటి స్థానాల్లో కొత్తగా బల్బులు బిగించాల్సి ఉంటుంది. అలాగే దోమల నివారణకు ఫాగింగి ఖర్చు కనీసం 10 నుంచి 15 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కానీ పంచాయతీల్లో పైసలు లేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో గ్రామాల్లో మురుగు నీరు, చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోతున్నాయి. పంచాయతీలకు రావలసిన ఇంటి పన్నులు కూడా వసూలు కావడం లేదు. గ్రామాల్లో చెత్తాచెదారం సేకరించడం కోసం గత ప్రభుత్వం ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. డీజిల్ కోసం డబ్బులు లేవని ట్రాక్టర్లను పక్కన పెట్టేశారు. ఎస్ ఎఫ్ సి నిధులు వస్తాయన్న ఆలోచనతో కొందరు సర్పంచులు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఆ నిధులు రాకపోవడంతో కిస్తీలు కట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీలో జనాభా ప్రాతిపదికన గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్లను నియమించింది. ప్రతి గ్రామంలో ముగ్గురి నుంచి పది మంది వరకు పనిచేస్తున్నారు. వీరికి ప్రతినెల గ్రామపంచాయతీ నుంచే వేతనాలు చెల్లించాల్సి ఉంటుంది. కానీ గత ప్రభుత్వం వీళ్ళ వేతనాలను నిలిపివేసింది. అలాగే సర్పంచుల పదవీకాలం ముగిసే నాటికే గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. వీటి కోసం మాజీ సర్పంచులు ఎమ్మెల్యేలు, ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. కానీ పంచాయతీల్లో పైసలు లేక పాలన గాడి తప్పడంతో ఇటు ప్రజాప్రతినిధులు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

# ప్రో.జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడిన ఉద్యమకారుడు,తెలంగాణ వాదాన్ని ప్రపంచాన్నికి వినిపించిన మహోజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు ప్రొఫెసర్ శ్రీ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహాన్నికి పూలమాల వేసి,నివాళులర్పించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .వారి వెంట భూపాలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్మనూర్ పాఠశాల లో కాంప్లెక్స్ సమావేశం



**అక్షర విజేత /మరికల్/ధన్వాడ:** మరికల్: మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ యందు ప్రాథమిక స్థాయి సముదాయ సమావేశములు నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశమునకు మండలములోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల 50% ఉపాధ్యా యులు సోమవారం 05.08.2024, మంగళవారం రోజు 06.08.2024, 50% ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ బాలనారాయణ మాట్లడుతూ ప్రతి పాఠశాల లోని విద్యార్థులు విద్యా ప్రణాళిక ద్వారా ఆశించిన అభ్యసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని మరికల్ మండలాన్ని విద్యాభివృద్ధి లో ముందుంచే ప్రయత్నం చేయాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు అంచనా వేయుటకు నవంబరు నెలలో నిర్వహించబోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులకు మండల రిసోర్స్ పర్సన్ లు తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి ఉత్సవాలను జరుపుకోవడమయినది. ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగరత్నమ్మ గారు, ఆర్ పి లు సుధీర్, వినోద్, సురేష్, కిషోర్, జ్ఞానేశ్వర్,సి ఆర్ పి లు అరుణ మరియు శివ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గణపురం మండలం,చెల్పూర్ గ్రామ వాస్తవ్యులు కీ.శే మోతుకురి ఐలమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్ళి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట గణపురం మండలం,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ సైక్లింగ్ పోటీలు..

**-విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి.**

**-తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మల్లారెడ్డి.**





**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ :** మరికల్ : తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి విజయ్ కాంతురావు, ఆదేశాల మేరకు,నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో మంగళవారం మరికల్ మండలం కన్మనూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 14 ,17 సంవత్సరాల లోపు బాలబాలికలకు రెండు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించారు, గెలుపొందిన వారికి మెమొంటోళ్లను ,మెడల్స్ ను అందజేసినట్లు బి.గోపాలం తెలిపారు. ఈ పోటీలను పాఠశాల జిహెచ్ఎం బాల నారాయణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం జెండా ఊపి ప్రారంభించారు ఈ పోటీలలో 30 మంది బాల బాలికలు పాల్గొన్నారు.బి .గోపాలం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్టామినాగల క్రీడా ఆణిముత్యాలను వెలికితీయుటకు, ప్రతి పాఠశాలలో సైకలింగ్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నామని, సైకిల్ తొక్కడం వలన సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము ,శారీరక దృఢత్వము, జ్ఞాపక శక్తి పెరుగుతుందని ఆయన తెలిపారు .ఈ పోటీలలో గెలుపొంది రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన వారిని ఈ నెల చివరి వారంలో వరంగల్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ఎంపికైన బాలబాలికలు:- పల్లవి, గాయత్రి, మమత ,శివాని, క్రాంతి,సాయికిరణ్ ,గణేష్ ఎంపికయ్యారని బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం బాల నారాయణ, పిడి రవికుమార్, ప్రత్యేక అధికారి మురళీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, పాఠశాల మాజీ చైర్మన్ నర్సింహులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, హనుమంతు, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సుహాసిని, కళావతి ,సుమలత, పవన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వర్గీకరణను వ్యతిరేకిస్తే సహించేది లేదు

## ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుండు నర్సింలు



**అక్షర విజేత నంగునూర్:-** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం లోని పాలమాకుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణను సుప్రీం కోర్ట్ తీర్పును పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుండు నర్సింలు గారు మాట్లాడుతూ గౌరవ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుంచి పోరాడి రాజ్యాంగబద్ధంగా ఏబిసిడి వర్గీకరణను సాధించిన మహోన్నత వ్యక్తిగా అభివర్ణించారు మరి ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం మొదలై 30 సంవత్సరాల కాలంలో ఎన్నో ప్రభుత్వ పథకాలకు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎస్సీల రిజర్వేషన్ వాటాలో మాదిగలకు మాదిగ ఉపకులాలకు ఎంతో అన్యాయం జరిగిందని అన్నారు అలాంటి అన్యాయాన్ని మాదిగ మాదిగ ఉపకులాలను కలుపుకొని ఉద్యమ రూపాన్ని ఉద్యమ కార్యచరణను రచించి నిస్వార్థ ఉద్యమం నడిపినటువంటి మందకృష్ణ మాదిగ గారు మాదిగ మాదిగ ఉపకులాలకు ఎంతో గొప్ప ఆదర్శప్రాయం అని అలాంటి న్యాయబద్ధమైనటువంటి పోరాటంలో విజయం సాధించిన కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళిత జాతి బిడ్డలను లేనిపోని మాటలు చెప్పుకుంటూ మనకేదో అన్యాయం జరిగిందని భావిస్తూ దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తప్పుపట్టే నాయకులకు చట్ట పరిధిలోనే శిక్షించాలని అన్నారు ఏ బి సి డి వర్గీకరణతో దళిత జాతి అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలియజేశారు అత్యున్నత న్యాయస్థానం తీర్పును గౌరవించలేని స్వార్థ నాయకులకు తగిన బుద్ధి చెప్పే పనిలో ఎమ్మార్పీఎస్ కార్యచరణ తీసుకునే విధంగా గౌరవ జాతీయ అధ్యక్షులు తో చర్చిస్తామని అన్నారు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఏబిసిడి వర్గీకరణను స్వాగతిస్తూ దళిత జాతి అన్ని వర్గాల సమన్యాయాన్ని జరిగే విధంగా సహకరించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ కార్యచరణ కచ్చితంగా ఉంటుందని అన్నారు.

## వనపర్తి నియోజకవర్గంలో

# విద్యాభివృద్ధి 500 కోట్లు

**-హరిజనవాడ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు ప్రకటించిన ఎమ్మెల్యే**

**-విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాదాపు 500 కోట్ల రూపాయలను కేటాయించినట్లు వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు, ఖిల్లా ఘనపురం, మామిడిమాడ, పాఠశాలలతో పాటు హరిజనవాడ పాఠశాలను సైతం దత్తతకు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.ఈ పాఠశాలలను ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యనిభ్యసించిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు 500 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పరచనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంగన్వాడి కేంద్రాలలో 3వ తరగతి వరకు విద్యనభ్యసించిన అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో డిగ్రీ వరకు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి నేడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో విద్య వైద్యం నీటిపారుదలపై ప్రత్యేక దృష్టి సారించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు .ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు పాఠశాలల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి డిపిఓ దేవకీ దేవి





**అక్షర విజేత నంగునూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మంగా చేపట్టిన స్వచ్ఛతనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాలమాకుల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకి దేవి పాల్గొని గ్రామంలోని హైస్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పచ్చదనం పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులకు మరియు గ్రామ సంపూర్ణమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నంగునూరు మండలం ఎంపీడీవో లక్ష్మప్ప, ఎంపీవో సత్యనారాయణ, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ శ్రీమతి సరిత , ఏపీవో ప్రభాకర్, నంగునూరు కాంగ్రెస్ పార్టీ మాడల్ ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ పంచాయతీ కార్యదర్శి అనిత, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు గ్రామ ప్రజలు ఇతర గ్రామసభ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు.**



**అక్షరవిజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ఐదు రోజులపాటు ప్రజలు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం శాయం పేట మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏం ఎల్ ఎ పాల్గొన్నారు. ముందుగా, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగాణంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం శాయంపేట లోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడ కొద్దిసేపు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు చేతపట్టి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. స్వచ్ఛమైన పర్యావరణాన్ని యథావిధిగా ముందు తరాలకు అందించాలని అన్నారు. పచ్చదనం పరిశుభ్రత తో గ్రామాలు విరాజిల్లి నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాల్సిందే

**-బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు**

**వేముల మహేందర్ గౌడ్**



**అక్షరవిజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..నాటి పీసీసీ..నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ లో భాగంగా బీసీల కులగణన చేపట్టి..కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 7న అమృత్ సర్ లో జరిగే ఓబీసీ జాతీయ మహాసభలకు బయలుదేరిన ఆయన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకులతో కలిసి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యనేత రాహుల్ గాంధీ ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం..బీసీలంతా ఏకమై..గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చామని, అదేవిధంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కేంద్రంలోని బిజెపికి (మ్యాజిక్ ఫిగర్) తగిన మెజార్టీ రాకుండా చేసి గుణపాఠం చెప్పామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్నికలలో మాట ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ కులగణన చేపట్టి..త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించి..ఎన్నికలకు పోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే చట్టసభలలో బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లను కల్పించే బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి..బీసీ బిల్లును ఆమోదించి.. బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రధానమంత్రి మోడీ చొరవ చూపాలని, లేకుంటే రానున్న రోజుల్లో బీసీలమంతా ఏకమై భారతీయ జనతా పార్టీని భూస్థాపితం చేస్తామని మహేందర్ గౌడ్ హెచ్చరించారు.

# నూతన తాసిల్దారిని శాలువాతో సత్కరించిన బిజెపి నాయకులు



**అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ :** శ్రీశైలం మండలం నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కె. వి శ్రీనివాసులు వారిని మంగళవారం సున్నిపెంట తాసిల్దార్ కార్యాలయం నందు శ్రీశైలం బిజెపి మండలం అధ్యక్షులు మాయాలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలి

**-ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం.**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజల అభ్యున్నతికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ 90వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ లో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బడుగు బలహీన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని, ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ సర్ సేవలు చిరస్మరణీయం

## భూపాలపల్లి డిఎస్పీ ఏ. సంపత్ రావు



**అక్షర విజేత భూపాలపల్లి :** జయశంకర్ సేవలు చిరస్మరణీయమని భూపాలపల్లి డిఎస్పీ ఏ. సంపత్ రావు అన్నారు. మంగళవారం ఎస్పి శ్రీ కిరణ్ ఖరే ఐపిఎస్ ఆదేశాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో డిఎస్పీ సంపత్ రావు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జయ శంకర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి రాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయుడు జయశంకర్ గారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే ప్రజలు ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని డిఎస్పీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్ రత్నం, సీసీ ఫసియొద్దీన్ జిల్లా పోలిసు కార్యాలయ సిబ్బంది, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భిణీలు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలి

**అక్షర విజేత నంగునూర్ :-** నంగునూరు మండలం పాలమకుల గ్రామంలో సురభి వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రి అయిన సురభి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సురభి నర్సింగ్ కళాశాల విద్యార్తులు పాలమాకుల గ్రామంలో కార్యక్రమం చేపట్టారు.తల్లి పాల ఆవశ్యకత ను మరియు ప్రాముఖ్యతను విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అక్కడికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకుతెలియపరిచారు.తల్లులకు డ్రైఫ్రూట్స్ మరియు పండ్లను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ డా.ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్వోడి డా.సాయి,



నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బతాయి , ఏఓ అమృత్ పాల్ సింగ్, పీ ఆర్ ఓ పర్శరాములు, రాజేష్,గ్రామ సెక్రటరీ ప్రణీత, ఏఈఓ అశోక్ ,మాజీ ఎం పీ టీ సి, మాజీ సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ ,అధ్యాపకులు ,మరియు నర్సింగ్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన వారికి గుర్తింపునివ్వాలి

**-స్వయంగా నేను రైతును, రైతుల బాధలు తెలిసిన వ్యక్తిని**

**-అందరితో కలుపుగోలుతనం ఉన్న వ్యక్తి మార్వాడ్ కృష్ణారెడ్డి**

**-15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింపు**

**-అధినాయకత్వం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తిని**

**- జనరల్ రావడం వలన ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్నా**

**-కాంగ్రెస్ పార్టీ నాయకుడు బార్వాద్ కృష్ణారెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన వారికే ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బార్వాద్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, సుమారు 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేశానని అన్నారు. అధినాయకత్వం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే వ్యక్తిని అని ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ కు కేటాయించడం వల్లనే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్నానని అన్నారు. మండల పరిధిలోని ప్రజలతో కలుపుగోలుతనంతో ఉండే వ్యక్తిని అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధరూర్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసిమెలిసి ఉండే వ్యక్తి బార్వాద్ కృష్ణారెడ్డి. స్వయంగా నేను రైతునని, రైతుల బాధలు తెలిసే వ్యక్తిని అని అన్నారు. రైతుల ధాన్యం తూకం విషయంలో సమస్యల పరిష్కారం కోసం గతంలో కృషి చేశానని, భవిష్యత్తులో కూడా ఎవరు ఆపదలో ఉన్న వెంటనే అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న వారి కంటే కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం పనిచేసిన కార్యకర్తలకే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని అన్నారు. గత ఐదు పర్యాయాల నుండి ఎమ్మెల్యే ఎన్నికల్లో మా గ్రామం నుండి మెజార్టీ తీసుకురావడానికి ప్రయత్నం చేశానని, ప్రతిసారి మెజార్టీ ఇచ్చామని అన్నారు. ధారూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, మండల పరిధిలోని ప్రజలందరికీ సుపరిచితుడినని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలు అధికారానికి దూరంగా ఉన్న నేను వాటిని వీడలేదని, పార్టీ ఎదుగుదల కోసం రాత్రింబవళ్లు కష్టపడ్డానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పలు సందర్భాలలో అన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారం నాకు మెండుగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ధారూర్ మండల సీనియర్ నాయకులు అందరూ నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడానికి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరానని, ఆయన నా పట్ల సానుకూలంగా ఉంటారని ఆశిస్తున్నానని అన్నారు. ఒకవేళ ధరూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నాకు ఇస్తే మండల పరిధిలోని రైతులకు సేవ చేసుకుంటానని అన్నారు.

# మరికల్,ధన్వాడ మండల కేంద్రాల్లో సర్పంచ్ ఎన్నికల చర్చ!!!

**అక్షర విజేత/మరికల్/ధన్వాడ :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసి, సెప్టెంబర్ నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలియ వస్తు ఉన్నది.ఈ విషయమై గ్రామాలలో సర్పంచ్ బరిలో నిలిచేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.అదేవిధంగా అంతర్గత సర్వేలు చేయించుకుని, గ్రామాలలో తమపై ఉన్నటువంటి ప్రజా అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం కూడా చేస్తున్నట్లు సమాచారం.మరికల్ మరియు ధన్వాడ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ బరిలో ప్రతి పార్టీ నుండి ఇద్దరు లేక ముగ్గురు ఉండడం వల్ల కొంత మేరకు అభ్యర్థులను ఎన్నుకోవడంలో ఆయా పార్టీలకు ఇబ్బందికరమైన




విషయమే,కాబట్టి గ్రామంలో వారి యొక్క మార్క్ ఎలా ఉంది?ప్రజల్లో వారి పట్ల అభిప్రాయం ఎలా ఉంది? అన్న విషయంపై నాయకులతో చర్చించి సర్పంచ్ అభ్యర్థులను నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ప్రజలు తమకు పని చేసే నాయకులకు పట్టం కట్టాలన్నది ప్రజల ఆకాంక్ష!!! ఏది ఏమైనా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే!!!

# బంగారు తెలంగాణకు భాగస్వామ్యులము అవుదాం..!

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి తెలంగాణ ప్రజలు మరచిపోరు. వారు కన్న కళాలు బంగారు తెలంగాణకు మనవంతుగా భాగస్వామ్యులము అవుదాం.తెలంగాణ సిద్ధాంతకర్తగా తొలి తరం ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్, ఆయనను తెలంగాణ రాష్ట్రం ఎప్పటికి మరచిపోదు అని అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ జిల్లా పోలీసు కార్యాలయంలో, ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ 1969 తొలి తరం తెలంగాణ ఉద్యమంలో, నాన్ ముల్కీ ఉద్యమంలో, ఇడ్లీ - సాంబార్ గోబ్యాక్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ ప్రజల యాస, బాషా, సంస్కృతులు, జీవన విధానం పై పూర్తి అవగాహన ఉన్న జయ శంకర్ . తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు వ్రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు, జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో సకల జనులను భాగస్వామ్యం చేయడానికి 'తెలంగాణ భావ జాల వ్యాప్తి- ప్రజా ఆందోళనలు- రాజకీయ ప్రక్రియ'లకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక, రాజకీయ అణిచివేత చర్యలను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆఫీసు సూపరెండెంట్ ఇంతియాజ్ , ఎస్బి ఎస్సైలు, పోలీసు సిబ్బంది పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా ముఖ్య ఉద్దేశం

**-ప్రతి వార్డులో మున్సిపల్ దర్బార్ ను నిర్వహిస్తాం**

**-వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటాం**

**-ఎంపీ సహకారంతో వికారాబాద్ మున్సిపల్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం**

**-ఎం ఎం టి ఎస్ ను లింగంపల్లి నుండి వికారాబాద్ వరకు పొడగింపుకు కృషి చేస్తాం**

**-బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ల నరోత్తం రెడ్డి**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా ముఖ్య ఉద్దేశమని బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ల నరోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు పట్లోళ్ల నరోత్తం రెడ్డి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో మున్సిపల్ దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారులకు తెలుపుతామని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం బిజెపి పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తుందని పేర్కొన్నారు. వారానికి రెండు రోజులు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిజెపి నాయకుల, ఆయా వార్డు ప్రజలతో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకుంటామని అన్నారు. రోడ్ల మరమ్మత్తు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, మొదలైన సమస్యలను తెలుసుకొని మున్సిపల్ అధికారులకు తెలియజేయడమే కాకుండా, కలెక్టర్ కార్యాలయానికి తెలియజేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వాటిని తొలగించే విధంగా అధికారులకు తెలియజేస్తామని అన్నారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న 34 వార్డులలో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని, అన్ని వార్డులలో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని, 20 వార్డులలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని అని అన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వికారాబాద్ మున్సిపల్ కు అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు వీలైనంతవరకు ఎక్కువగా రావడానికి ప్రయత్నం చేస్తామని, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి, అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. లింగంపల్లి నుండి వికారాబాద్ వరకు ఎం ఎం టి ఎస్ ట్రైన్ వచ్చే విధంగా కృషి చూస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో హైదరాబాద్ నుండి వికారాబాద్ వరకు 4 లైన్ల రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఎంపీ ప్రత్యేక నిధులతో వికారాబాద్ జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. నాపై ఎంతో నమ్మకంతో బిజెపి పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షునిగా అధిష్టానం నియమించిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాయశక్తుల కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతోపాటు, బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు. బిజెపి పార్టీ నాయకులతోపాటు, జిల్లా అధ్యక్షుడైన మాధవరెడ్డి తో 100 శాతం సత్సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని అన్నారు.

# గుడి బాట కొరకు రీలే నిరహర దీక్ష

**-స్పందించి హామీ ఇచ్చిన మున్సిపల్ చైర్మన్**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. :** జమ్ములమ్మ దేవత గుడికి దారి కోసం దీక్ష మెకానిక్ శ్రీను ఆధ్వర్యములో మంగళవారం రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. మద్దతుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము దీక్ష మద్దతు ఇచ్చారు వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి రాజా రామేశ్వర రావు ప్రతిష్టపన చేసిన గుడి జమ్ములమ్మ గుడి ఈ గుడికి రాజా రామేశ్వర రావు సంత కొరకు స్థలం కేటాయించారు. ప్రతి మృగశిర కార్తికి జమ్ములమ్మ గుడికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. అప్పుడు సంతకు కేటాయించిన స్థలం మొత్తం భక్తులతో కిటకిటలాడుతుంది, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు సంత స్థలంని మున్సిపలిటి కార్యాలయనికి కేటాయించి జమ్ములమ్మ గుడికి వెళ్లె బాటని 20 ఫీట్ల వెడల్పు గల బాటను వదలడం జరిగినది, కాని వనపర్తి జిల్లా ఏర్పాటు చేసిన తర్వాత జిల్లా కార్యాలయల కొరత వలన ఇట్టి మున్సిపలిటి కార్యాలయంను వనపర్తి జిల్లా ఎస్పి కార్యాలయం కొరకు కేటాయించారు. అప్పుడు ఎస్పి కార్యాలయం బద్రత కొరకు జమ్ములమ్మ గుడికి వెళ్లె దారిని మూసివేసి ప్రవారి గోడను నిర్మించడం జరిగినది. అప్పటి ఎస్పి మాకు కొత్త కార్యాలయం ఏర్పాటు అయిన తర్వాత మేము ఇట్టి భాటను పునరుద్దరించి ఇస్తాము అని చెప్పటం జరిగినది. కాని ప్రస్తుతం బాట లేదు ఇట్టి జమ్ములమ్మ గుడికి ప్రతి మంగళవారం శుక్రవారం భక్తులు వందలదిగా వస్తారు. కాబట్టి భక్తుల సౌకర్యర్తం జమ్ములమ్మ గుడికి బాట ని ఇవ్వవలసిందిగా కొరడమైనది. బాట కొరకు గతంలో కూడ అనేక సార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగినది. కాని ఏలాంటి స్పందన లేకపోవడం వలన ఈ రోజు మెకానిక్ శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం నుండి జమ్ములమ్మ అమ్మ గుడికి బాట ఇచ్చేవరకు రీలే నిరహర దీక్ష చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి సుగురు రాము, మామిళ్ళపల్లి రాయన్న సాగర్, నవీన్ చారి ,బిజెపి జిల్లా ఐటీ సెల్ అండ్ సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, పెద్దపులి కిరణ్, అరవింద్ ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ ఆఫీస్ ముందు దీక్ష చేస్తున్న కాలనీవాసులు మెకానిక్ శీను వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము కి వారి బృందానికి మున్సిపల్ చైర్మన్ మహేష్ వారితో మాట్లాడి ఎమ్మెల్యేతో మాట్లాడి నెల లోపల రోడ్డు ఇస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష మున్సిపల్ చైర్మన్ నిమ్మరసం ఇచ్చి విరమించడం జరిగింది.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



**అక్షరవిజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.
మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ 90 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని వారి సేవలను కొనియాడారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ బాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. తెలంగాణ ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని , తెలంగాణా ఉద్యమ సిదంతా కర్త అని వారి ఉద్యమ స్పూర్తిని, సేవలను కొనియాడారు. జయశంకర్ కలలుగన్న తెలంగాణ మనకు సిద్ధించిందని ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అబివృద్ది అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కొత్తపల్లి జయశంకర్ 91 వ జయంతి పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతి మారాజ్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన మహానుభావుడు, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధన కోసం తొలుతడుగులేసి, తన జీవిత చరమాంకము వరకు పోరాడిన మహెూన్నత వ్యక్తి అన్నారు. తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచారని, ఆయన చేసిన కృషికి మనం స్వేచ్ఛ వాయులు పీలుస్తున్నామని, తెలంగాణ యావత్తు ఎల్లప్పుడూ ఆ మహానుభావుని స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా. వి.వి రావు, డా.బాలరాజ్, డా.కమ్రన్, వైద్య విభాగాధిపతులు, పద్మ,సాయిలు ఆఫీసు సూపరింటెండెంట్, చంద్రకళ నర్సింగ్ గ్రేడ్ 1, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ప్రాథమిక పాఠశాల ముడుమాల



**అక్షర విజేత కృష్ణ :** నేడు కృష్ణ మండల పరిధిలోని ముడుమాల ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ ఆదేశానుసారం నిర్వహించిన జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి జయమ్మ, ఉపాధ్యాయులు రాధరాణి, యవకులు అంజనేయులు, నిజగుణ శివ యోగి, సర్వీస్ పర్సన్స్ శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, సురేఖ, నర్సమ్మ, మునీబాయి, గ్రామ ప్రజలు, హనుమంతు, రామప్ప, బోయ శేఖర్, వెంకటేష్ మరియు 1నుండి 5వ తరగతి విద్యార్థులు పాల్గొని వారి సేవలను స్మరించుకుని, వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలియజేసి, వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా జరుపుకున్నారు. తదనంతరం విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం

**-జయంతి వేడుకలో ఎమ్మెల్యేలు కలెక్టర్**



**అక్షరవిజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కంటేశ్వర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆచార్య జయ శంకర్ అందించిన సేవలను కొనియాడారు. అనేక వనరులు ఉన్నప్పటికీ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఆశించిన రీతిలో అభివృద్ధి సాధించకపోవడానికి గల కారణాలను, తెలంగాణాకు జరిగిన అన్యాయాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించడంలో జయశంకర్ కృతకృత్యులయ్యారని అన్నారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజలలో ఉద్యమ స్పూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయం అయిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, అంతకు ముందే ప్రొఫెసర్ జయశంకర్ స్వర్గస్థులు కావడం ఎంతో బాధ కలిగించిందన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తూ అహరహం శ్రమించారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై గర్భిణిలు, బాలింతలకు అవగాహన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గంగస్తాన్ ఫేజ్ -2 వివేకానంద ధ్యాన మందిరము లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరం యొక్క థీమ్ అంతరాలను పూరిద్దాం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ప్రసవాల ఆసుపత్రులలో తల్లిపాల సంస్కృతిని ప్రోత్సాహిద్దాం ,పుట్టిన గంట లోపల తల్లిపాలు పట్టడం పైన, ముర్రుపాల ప్రాముఖ్యత పైన, ఆరునెలల వరకు కేవలం తల్లిపాలుమాత్రమే పట్టడం పైన, ఆరు నెలల తర్వాత అనుబంధ పోషకాహారం తినిపించడం పైన అంగన్వాడీ టీచర్లకు, గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో నగర మేయర్ నీతూ కిరణ్ ,మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ,మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ , జిల్లా సంక్షేమాధికారిణి రసూల్ బి,డిప్యూటీ డీఎంహెచ్ వో అంజనా మేడమ్,ఆర్ కే ఆసుపత్రి దీపక్ రాథోడ్ ,సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్ ఆఫీసర్ ధర్మా నాయక్, నిజామాబాద్ అర్బన్ ఇంచార్జ్ సి డి పి వో నందిని, ఐ సి డి యస్ సూపర్ వైజర్ లు అంగన్వాడీ టీచర్లు ,గర్భవతులు, బాలింతలు ,పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏ లకు నైట్ డ్యూటీ లను నిలుపుదల చేయాలి



**అక్షర విజేత,ప్యాపిలి:** వీఆర్ఏలకు నైట్ డ్యూటీలను నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు నందిపల్లి నాగేష్,మండల అధ్యక్షులు టి.రామచంద్రుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఆర్డిఓ మహేశ్వర రెడ్డి కి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ వీఆర్ఏలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా నైట్ డ్యూటీలను మోపడం సరికాద న్నారు. అర్హులైన వీఆర్ఏలకు వాచ్మెన్ ,అటెండర్,రికార్డు అసిస్టెంట్, వీఆర్వో పోస్టులలో ప్రమోషన్స్ ఇవ్వాల న్నారు.తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా మన రాష్ట్రంలో కూడా పే స్కేలు అమలు చేయాలని,నైట్ డ్యూటీలను నిలుపుదల చేసే వరకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని,భద్రత కల్పించాలని,మహిళలతో రాత్రిపూట డ్యూటీలను చేయించడం తక్షణమే ఆపాలని తదితర వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు బి.చంద్రశేఖర్, సువారీ కృష్ణ, మనోహర్,గోపాల్, రామ నాయుడు,లక్ష్మన్న,బి.రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



**అక్షర విజేత మందమర్రి :** సింగరేణి ఏరియా స్పోర్ట్స్ లో పనిచేస్తున్న మహిళా కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు ఎండి అక్బర్ అలీ చిట్టి మల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ గత నెల 9వ తేదీ నుండి ఏరియా స్పోర్ట్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు మహిళా కార్మికులను కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ విధుల్లోకి తీసుకోవడం లేదని వెంటనే వారిని తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో పనిచేస్తున్న వారిని కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ నా మనసులు. ఉన్నారంటూ పాత కాంట్రాక్ట్ దగ్గరికి వెళ్ళమని వారిపై సింగరేణి పరిధిలో కాంట్రాక్టర్లు మారినప్పటికీ కాంట్రాక్టు కార్మికులు అలాగే ఉంటారని ఆయన గుర్తు చేశారు వారిని వీధుల్లోకి తీసుకోకపోతే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన చేస్తామని . హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో రోడ్లపైనే పశువుల తిష్ట

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పలు ప్రాంతాల్లో యాక్సిడెంట్లకు గురవుతున్న వాహన చోదకులు
- రోడ్లపైనే వదులుతున్నపశువుల యజమానులు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో రోడ్లపై ఎక్కడా చూసిన పశువులు(ఎద్దులు) తిష్ట వేస్తున్నాయి. నగర ప్రజలు ఇప్పటికే తీవ్ర ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా రోడ్ల మధ్యలో పశువులు కూర్చోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నగరంలోని ప్రధాన ప్రాంతాలైన బస్టాండ్ బ్రిడ్జి, కంఠేశ్వర్, ఆర్ వోబి బ్రిడ్జి, పోలీసు కమిషనర్ కార్యాలయం ఎదుట, వినాయక్ నగర్, హైదరాబాద్ రోడ్డు, గాంధీచౌక్, ఆటోనగర్, మాలపల్లి, బడా బజార్, వర్ని చౌరస్తా, ఆర్ ఆర్ చౌరస్తా ప్రాంతంలో నిత్యం పశువులు రోడ్లపైనే ఉంటున్నాయి. రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ వాహనదారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగించడంతోపాటు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వేగంగా వెళ్లే వారు గమనించకపోతే రోడ్డు ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నది. ప్రమాదాలు జరిగితే బాధ్యులు అధికారులా? లేక పశువుల యజమానులా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. చౌరస్తాలలో సిగ్నల్ పడ్డ తర్వాత వాహనదారులు ఒక్కసారిగా రోడ్డుపై ప్రయాణిస్తుండడంతో పశువులు రోడ్డపై ఉన్న విషయాన్ని గమనించక యాక్సిడెంట్లకు గురవుతున్నారు. దీంతో వాహనదారులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నెత్తినోరు బాదుకుంటున్నారు. అయితే గతంలో ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండాపోయిందని వాహనదారులు







వాపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతరం అవుతున్న తరుణంలో పశువులు రోడ్లపై గుమ్మిగూడి ఉండడంతో ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇటు ట్రాఫిక్ ను కంట్రోల్ చేయాలో లేక పశువులను రోడ్లపై నుంచి వెళ్లగొట్టాలేక ట్రాఫిక్ పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. అయితే వినాయక్ నగర్, హైదరాబాద్ రోడ్డు, బస్టాండ్ బ్రిడ్జిల మధ్యలో పశువులు రోడ్లపై నిలువడంతో ట్రాఫిక్ నిలిచిపోతుంది. రాత్రిపూట వాహనదారులు రోడ్లపై నిలిచి ఉన్న పశువులను గమనించక ప్రయాణిస్తుండడంతో యాక్సిడెంట్ల భారిన పడుతున్నారు. గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎద్దు మరణించింది.

వందల సంఖ్యలో తిరిగే వాహనాలకు ఆవులు, ఎడ్లు, గేదెలు రోడ్డుపై కూర్చొని ఉండడంతో ప్రయాణికులు తమ వాహనాలకు బ్రేకులు వేయాల్సిన పరిస్థితి వస్తున్నది. ముందు వెళ్తున్న వాహనాల కార ణంగా రోడ్డుపై ఉన్న పశువులు కనిపించక చాలా మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి గాయాలపాలైన ఘటనలూ ఉన్నాయి. అయితే కొందరు ఖురేషిలు మూగజీవాలను శాటాపూర్, ఇచ్చోడ, ఇందల్వాయి తదితర ప్రాంతాల్లో తక్కువ ధరలకు కొనుగోలు చేసి నగరంలోవాటిని రోడ్లపై విడిచిపెడుతున్నారు.

## మరిపెడలో చందా శంకర్

# ప్రధమ చికిత్స కేంద్రం సీజ్

- ప్రధమ చికిత్స కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ
- ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు ఆంటీ బయోటిక్స్ ఇంజక్షన్లు
- రానున్న కాలంలో వరుసగా దాడులు నిర్వహిస్తాం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి





**అక్షర విజేత మరిపెడ:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి నేతృత్వంలో మరిపెడ బంగ్లాలోని చందా శంకర్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగులకు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటిక్స్, సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ చికిత్స చేస్తుండగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న పేషంట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వారికి తగిన చికిత్స కొరకు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేసి, స్థానిక పోలీస్ శాఖ వారి రెవెన్యూ శాఖ వారి సహకారం తో చందా శంకర్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాన్ని సీజ్ చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరిపెడ బంగ్లాలో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ఆర్ఎంపీలు వారి స్థాయికి మించి వైద్యముచేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు చేయబడుతున్నాయని వారు అందజేయు వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలవుతున్నారని మెడికల్ షాప్ నిర్వహిస్తు దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం వుందని రానున్న కాలము లో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు.ప్రథమ చికిత్స నిర్వాహకులు తమ పేరు ముందు “డాక్టర్” అని వ్రాసుకోకూడదని వారు నిర్వహించు చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై “ఫస్ట్ ఎయిడ్ సెంటర్” లేదా “ప్రథమ చికిత్స కేంద్రము” అని మాత్రమే ప్రధర్శించవలెనన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హెూం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రధర్శించరాదని వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని వారు స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదని, వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ ఎక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని వారు రోగులకు ఇన్ పెషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని వారు రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం,అబార్షన్లు చేయుట,కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని, వారు రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో స్టానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యదికారి డాక్టర్ రవి, జిల్లా ఉప మాస్ మీడియాఅధికారి ప్రసాద్, డిపిఎంఓ రవీందర్ రావు, హెల్త్ ఎడ్యుకేటర్ కేవి రాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ ఏఎస్ఐ మహేందర్, కాని స్టేబులు కైలాసం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన నిర్మాణాలను తొలగించాలి

## -కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ విద్యా సంస్థలలో శిథిలావస్థకు చేరిన పాత భవనాలు, వాటర్ ట్యాంకులు వంటి నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఆలూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పాఠశాలలోని తరగతి గదులు, కిచెన్, స్టోర్ రూంలను పరిశీలించారు. ఆవరణలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్, పాత టాయిలెట్స్ ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని తొలగింపజేయాలని సూచించారు.



లేనిపక్షంలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు కూలి ప్రమాదాలు చోటుచేసుకునేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. కాలం చెల్లిన నిర్మాణాలను తొలగించేందుకు పంచాయతీ రాజ్ శాఖకు ప్రతిపాదనలు పంపామని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలలో చేపట్టిన పనులను పరిశీలించిన కలెక్టర్, తుది దశ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన పనులకు సంబంధించి ఎం.బీ రికార్డు చేసి నివేదికలు పంపాలని, దీనివల్ల వెంటది వెంట బిల్లులు మంజూరు చేసేందుకు వీలుంటుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# 200 గజాలలో ఆరు ఫ్లోర్ల బహుళ అంతస్తుల భవనాలు

## ఈ అక్రమ నిర్మాణాలను ఆపేదెవరు





**అక్షరవిజేత శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది ఎక్కడ చూసినా బహులంతస్తులు నిర్మాణాలే కనిపిస్తున్నాయి జీవీ కాలనీ హై టెన్షన్ లైన్ లో అక్రమ నిర్మాణాలు ఏదేచగా నడుస్తున్న జిహెచ్ఎంసి అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ప్రతినిత్యం రద్దీగా ఉండే పార్కు పక్కనే 200 గజాలలో ఏకంగా 6 ఫ్లోర్ల బహులంతోస్తులు నిర్మాణం చేపడుతున్న జిహెచ్ఎంసి అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ఒకవేళ ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యులు అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు పార్కు వచ్చే కాలనీవాసులు ఆ రోడ్డు మార్గంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్న బిల్డింగు నిర్మాణదారులు ఏదేచ్ఛగా బహులంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ఈ బహుళ అంతస్తుల నిర్మాణాలపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:-** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఎంపీపీ ఎస్ సీతారాంపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త గా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదు అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడి నుండి మహోపా ధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారని తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచ లంచలుగా ఆశయ ఆలోచనలకు పదును పెడుతూ, రాష్ట్ర సాధనకు ఆయువుపట్టు అయి అందరి హృదయాలలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంగీలాల్, సందీప్,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రూ.43 కోట్లతో ఆర్మూర్ లో తాగునీటి విస్తరణ పనులు

## - ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి వెల్లడి

## - కలెక్టర్ తో కలిసి పంప్ హౌస్, వాటర్ ట్యాంకుల పరిశీలన





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆర్మూర్ మున్సిపల్ పట్టణం పరిధిలో తాగునీటి విస్తరణ పనుల కోసం రూ.43 కోట్ల నిధులను వెచ్చించనున్నామని బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యేలు మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించి తాగునీటి సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. సిద్దులగుట్టపై గల పంప్ హౌస్, హౌసింగ్ బోర్డు కాలనీ, ధోబీఘాట్ వాటర్ ట్యాంకులు, బాల్కొండ గుట్టపై గల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి వనరులను పెంపొందించేందుకై అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆర్మూర్ మున్సిపాలిటీకి రూ. 43 కోట్ల నిధులను మంజూరు చేశాయని తెలిపారు. ఈ నిధులతో అవసరమైన చోట కొత్త ట్యాంకుల నిర్మాణాలు, పైప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే రానున్న మరో ఇరవై ఏళ్ల వరకు ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు తాగు నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ట్యాంకుల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించిన ప్రతిపాదిత స్థలాలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ సందర్శించిన సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి చేయబడిన రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలెవరూ తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా పనులను పక్కాగా జరిపించాలని హితవు పలికారు. ప్రజోపయోగ పనులలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంచర్ లు ఏర్పాటు చేస్తున్న వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. వీరివెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య, డీసీసీబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# సహకార సంఘం లో సభ్యత్వం కోసం రైతుల ఆందోళన



**అక్షర విజేత కొండపాక :** కొండపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వాలంటూ మంగళవారం రోజున రైతులు ఆందోళనకు దిగారు. సహకార సంఘం వద్దకు వచ్చిన రైతులు సంఘం సీఈవో రాజును సభ్యత్వం ఇవ్వాలని కోరగా అది నా పరిధిలో లేదు, చైర్మన్ చెబితేనే సభ్యత్వం ఇస్తానని తెలిపారు. దీంతో ఆగ్రహించిన రైతులు వ్యవసాయ ఉండి పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు సభ్యత్వం ఇవ్వాలని నిబంధన ఉన్న ఎందుకు ఇవ్వడంలేదని నిలదీశారు. సభ్యత్వం కోసం దరఖాస్తు చేసి నెలలు గడుస్తున్న ఎందుకు ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా ఉన్న కొంతమందికి సభ్యత్వం ఇస్తూ మిగతా రైతులకు ఎందుకు ఇవ్వడం లేదు అన్నారు. పై విషయం జిల్లా సహకార సంఘం అధికారి కరుణ కు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు

### దరఖాస్తులు స్వీకరించాలి

### : డి . సి .ఓ .కరుణ

అర్హులైన ప్రతి రైతు నుండి సహకార సంఘం సభ్యత్వం కోసం దరఖాస్తులు స్వీకరించాలని సీఈఓ రాజును ఆదేశించారు. రెండు మూడు రోజుల్లో అందుకు సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తిస్థాయి ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ లక్ష్యం : గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి



**అక్షర విజేత, గోపాలపురం, :** ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, మరియు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని అన్నారు. గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు, అనంతరం నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు,



# గంగారం దళిత మహిళ వద్ద 75 వేలు కాజేసిన దొర ఇర్ఫాన్ పటేల్

-భూ సమస్యను పరిష్కరిస్తానని చెప్పి దొర ఇర్ఫాన్ పటేల్ చేతివాటం
-మా ఊరి దొరే కదా అని నమ్మినందుకు పుచ్చి భూరెలు అయినట్టుంది
-దళిత మహిళ మన్నె శకుంతలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ధీమా
-దొరలు, పటేళ్లు ఎన్నో ఏళ్లుగా దళితులను మోసం చేస్తూనే ఉన్నారని విమర్శ
-భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేక కౌంటర్ తెరువాలని డిమాండ్
-దళిత మహిళ మన్నే శకుంతల కు ఒక దొర ద్వారా జరిగిన మోసాన్ని విచారణ చెయ్యాలి
-మన్నే శకుంతలకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం
-సిపిఐ పార్టీ చిలప్ చెడ్ మండల కార్యదర్శి జయరాజు




**అక్షరవిజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మా ఊరి పటేలే కదా అని నమ్మినందుకు పుచ్చి భూరెలు అవుతాయి అన్న చందగా ఉంది దళిత మహిళ మన్నె శకుంతల పరిస్థితి. తనను ఇంత మోసం చేస్తాడు అనుకోలేదని ఒక దొర చేతిలో మోసపోయిన దళిత మహిళ తన ఆవేదనను మీడియా ముందు ఉంచింది. భూ సమస్య పరిష్కరిస్తానని చెప్పి ఒక దళిత మహిళ అయిన మన్నె శకుంతల వద్ద 75 వేలు కాజేసిన గంగారం గ్రామానికి చెందిన దొర ఇర్ఫాన్ పటేల్ తన చేతి వాటం చూపాడు. నర్సాపూర్ నియోజవర్గంలోని చిలప్ చెడ్ మండలం గంగారం గ్రామానికి చెందిన దళిత మహిళ ను అదే గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ అయిన దొర ఇర్ఫాన్ పటేల్ నిట్టనిలువున ముంచినట్టు బాధితురాలు మీడియా దృష్టికి తీసుకవచ్చింది. తనకున్న భూ సమస్యను మా ఊరు దొరే కదా అని నమ్మింది. దొర ఇర్ఫాన్ పటేల్ భూ సమస్య పరిష్కరిస్తానని చెప్పాడని అందుకు 75 వేలు ఖర్చు అవుతుందని నమ్మించి తనకు ఎలాంటి సహాయం చేయక పొగ తాను ఇచ్చిన డబ్బును తిరిగి వాపసు ఇవ్వమని అడిగితే బుకాయిస్తున్నడని బాధిత దళిత మహిళ ఆవేదన చెందింది. ఈ సందర్భంగా దళిత మహిళకు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జయరాజు అండగా నిలిచాడు. ఒక దళిత మహిళ భూ సమస్య పరిష్కారం చేస్తానని మాయ మాటలు చెప్పి 75 వేలు ఖాజెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. దొరలు, పటేళ్లు ఎన్నో ఏళ్లుగా దళితులను ఏదొ ఒక రకంగా మోసం చేస్తూనే ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం వీటికి ఇప్పటికైనా అడ్డుకట్ట వేయాలని అన్నారు. దళితులకు భూ సమస్యలు ఏమైనా ఉంటె వాటిని వెంటనె పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం గ్రామ పంచాయతి కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ తెరువాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే సిపిఐ పార్టీ ద్వారా పేద ప్రజల భూ సమస్యల కొరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపదుతామని హెచ్చరించారు. గంగారం గ్రామం లొ దళిత మహిళ మన్నె శకుంతల కు ఒక దొర ద్వారా జరిగిన మోసాన్ని విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన సంబందిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే బిడ్డకు అమృతం

**-6 నెలల వరకు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం.**





**అక్షర విజేత, మహాదేవపూర్:** భూపాలపల్లి జిల్లా మహాదేవ పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు,గర్భిణీలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన సదస్సు నిర్వహించారు. అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి సూపర్వైజర్ రమ మాట్లాడుతూ .మండలంలో ఈనెల7వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.తల్లి పాల ప్రాముఖ్యత,తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.వైద్య ఆరోగ్య శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ,పంచాయతి రాజ్ శాఖల సమన్వయముతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ముర్రుపాలు బిడ్డకు అమృతం లాంటివి అని వివరించారు.తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్నారు.వీటిలో బిడ్డకు అవసరమైన అన్ని పోషకాలు ఉంటాయనీ, అలాగే వ్యాధి నిరోధక శక్తి కలుగుతుందని చెప్పారు.బిడ్డకు మొదటి 6నెలలు తల్లి పాలే సంపూర్ణ ఆహారమన్నారు.6నెలలు దాటిన తరువాత తల్లి పాలతోపాటు అనుబంధ ఆహారం కూడా ఇస్తారని తెలిపారు.తల్లిపాలు శిశువును న్యుమోనియా,అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు.పిల్లల మేధస్సు ను మెరుగుపరచడంలో తల్లి పాలు సహాయ పడతాయన్నారు.ముఖ్యగా గర్భిణి స్త్రీ లకు,బాలింతలకు,కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి లోను తల్లి పాల వారోత్సవాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రధాన కూడలిలో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమ పంచాయతీ కార్యదర్శి మహేష్ పటేల్ అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి. శ్రీకళ .పద్మ. విజయ. ఆయాలు ఏఎన్ఎం సుజాత.ఆశా వర్కర్ సుజాత . సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు నిధుల కేటాయింపు పట్ల టిఎస్ యుటిఎఫ్ హర్షం



**అక్షర విజేత వికారాబాద్ :** స్కూల్ ఫెసిలిటీ మెయింటినెన్స్ గ్రాంట్ పేరుతో పాఠశాలల్లో పారిశుధ్యం నిర్వహించటానికి, మొక్కల సంరక్షణకు విద్యార్థుల సంఖ్య ప్రకారం రూ 3000 నుండి రూ 20000 వరకు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జిఒ నెం. 21 ద్వారా ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల టిఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సీహెచ్ వెంకట్ రత్నం మంగళవారం వికారాబాద్ మండలంలో కేజీబీవి అనతగిరిపల్లి,గిర్ గిట్ పల్లి,జంభాపూర్ ,కోటం గుట్ట, చిటం పల్లి పీలారం,మైలర్ దేవరం పల్లి,మదన్ పల్లి, అత్వెల్లి పాఠశాలలో సంఘం సభ్యత్వం నమోదు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసింది. గత నాలుగేళ్ళుగా పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ పెద్ద సమస్యగా మారింది. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అప్పగించినప్పటికీ 90 శాతం పంచాయతీల్లో అమలు జరగలేదు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి , యుయస్పిసి, టిఎస్ యుటిఎఫ్ పలుమార్లు ప్రాతినిధ్యాలు చేసి ఆందోళనలు నిర్వహించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తదుపరి వారి దృష్టికి సమస్యను తీసుకెళ్ళిన వెంటనే సానుకూలంగా స్పందించారు. మార్చి 10న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో జరిపిన సమావేశంలో స్వీపర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ఆగస్టు 2న పదోన్నతి ఉపాధ్యాయులతో నిర్వహించిన ముఖాముఖిలో పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు ప్రకటించి, చెప్పిన మాట ప్రకారం జిఒ విడుదల చేశారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ నుండి పది నెలలకు నిధులను విడుదల చేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కల సంరక్షణ కోసం ఈ నిధులను ఖర్చు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమములో టి యస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు,యన్ వినోద్ కుమార్,నాయకులు బసప్ప,ప్రభాకర్,బుచ్చయ్య , పి.లక్మయ్య,వెంకటయ్య అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**-. డిఐఈవోకు ఫిర్యాదు చేసిన టీఎన్ఎస్ నాయకులు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఐఐటి,నీట్ ఫీజుల పేరుతో అక్రమంగా ఫీజులు వసూల్ చేస్తున్ననారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ ఎఫ్ స్టేట్ సెక్రటరి యూసుఫ్ బిన్ అబూద్ డిమాండ్ చేశారు. మంగళవారం డిఐఈవో కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం యూసుబ్ బిన్ అబుద్ మాట్లాడుతూ వినాయక్ నగర్ లోని నారాయణ కళాశాల కరస్పాండెంట్ అమాయక తల్లిదండ్రుల నుండి ఇంటర్మీడియట్ ఫీజుతో సహా ఐఐటీ,నీట్ ఫీజుల పేరుతో ప్రతి విద్యార్థి నుంచి లక్ష రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. నారాయణ కరస్పాండెంట్పై వెంటనే చర్య తీసుకోవాలని కోరారు. విద్యార్థుల ఫీజుల కోసం తల్లిదండ్రులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీనిపై విద్యా శాఖ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అమాయకుల నుంచి ఎక్కువ డబ్బు సంపాదించేందుకు ఉద్దేశపూర్వకంగా విద్యను వ్యాపారంగా మార్చుకున్నట్లుగా నారాయణ కళాశాల వ్యవహరిస్తు ఒదన్నారు. కావున వినాయక్ నగర్లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాల యజమాన్యం, కరస్పాండెంట్పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పదవి అయిపోయిన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటా



**అక్షర విజేత మరిపెడ:-** ప్రజాసేవకై ఐదేళ్ల క్రితం స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిపెడ జడ్పీటీసీ అభ్యర్థిగా నేను బరిలో నిలబడగా నన్ను మీ ఓటు ద్వారా ఆశీర్వదించారు.. మీరిచ్చిన తీర్పుతో ప్రజా క్షేత్రంలో జడ్పీటీసీగా నా వంతు బాధ్యతను నిర్వర్తించాను. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అధిష్టానం ఆదేశానుసారం నా కర్తవ్యాన్ని మండలంలో అభివృద్ధి పనులకు జడ్పీ నుంచి నిధుల కేటాయింపుల్లోనూ నా వంతు పాత్ర పోషించాను. నేటితో నా పదవీ కాలం పూర్తి కానుడటంతో ప్రజాప్రతినిధిగా కాకపోయినా ప్రజా నాయకురాలిగా ఎల్లప్పుడు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో చేదోడు వాదోడుగా నిలుస్తాను.నాపై నమ్మకముంచి అవకాశం ఇచ్చిన డోర్నకల్ అభివృద్ధి ప్రదాత, జననాయకుడు మాజీ మంత్రి శ్రీ ధరంసోత్ రెడ్యానాయక్ కి, మాజీ ఎంపీ , టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ కవీతకీ,మరిపెడ మండల జననేత, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావుకి,యువ నాయకులు ధరంసోథ్ రవీచంద్ర నాయక్ కీ.శే.రామసహాయం రంగారెడ్డి కీ, రామ సహాయం సత్యనారాయణ రెడ్డి ఓడి ఎమ్మెస్ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి , రామడుగు అచ్యుత రావు కీ మాజీ ఎంపీపీ వేంకన్న అరుణా రాంబాబు, మున్సిపల్ ఛైర్పర్సన్ సింధూరా రవీ బాల్నేమాణిక్యం తాళ్లపల్లి రాణి శ్రీనీవాస్ చాపలు యాదగిరి రెడ్డి కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఐదేళ్ల పాటు నాకు పాలన విభాగంలో సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సర్పంచులకు, ఎంపీటీసీలకు, నాయకులకు, కార్యకర్తలకు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులకు, ప్రత్యేకంగా మా కష్ట సుఖాల్లో మా వేన్నంటే ఉండి అన్నీరకాలుగా తోడ్పాటునందించీన మా కుటుంబ సభ్యులకు, మీత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఐదేళ్ల పాటు నాకు అవకాశమిచ్చిన ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు అని తేజావత్ శారదా రవీందర్ నాయక్ తెలిపారు.

# తాత్కాలిక పద్ధతిన హిందీ భాష అధ్యాపకుల నియమాకం

**అక్షర విజేత :నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు హిందీ భోదించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది, డిగ్రీలో ద్వితీయ భాషగా హిందీ సబ్జెక్ట్ కల్గి హిందీ పండిట్ ట్రైనింగ్ /బి. ఎడ్ లో హిందీ మెథడాలజీగా కల్గి టెట్ ఉత్తీర్ణత గల వారు ధరఖాస్తు చేసుకోవాలని . ఒక్క పిరియడ్ కు 182 రూపాయలు గౌరవ వేతనం, ఇవ్వబడును నెలలో 100పిరియడ్లు భోధించవలెను ఇది పూర్తిగా తాత్కాలిక పద్ధతిలో జరుగుతుంది.అర్హత అసక్తి గల వారు ఈ నెల 12-8-2024న ఉదయం 11 గంటలకు తగిన ధృవపత్రాలతో ఇంటర్వ్యూ డెమో క్లాసుకు ఆదర్శ పాఠశాలకు హాజరు కాగలరని ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు కోరారు



## కమ్యూనిస్టు కార్యాలయాలు

# పోరాట కేంద్రాలుగా ఉండాలి

-దేశంలో మోడీది బ్లాక్మెయిల్ రాజకీయం

-ప్రతిపక్షాలను ప్రజలను గౌరవించని వారు ఇళ్లకే పరిమితమయ్యారు

-రౌడీయిజం అవినీతి అహంభావం పెరిగితే పతనం తప్పదు

-దేశానికి కమ్యూనిస్టుల అవసరాన్ని అంతా గుర్తిస్తున్నారు

-సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ





**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కమ్యూనిస్టు కార్యాలయాలు పోరాట కేంద్రాలుగా విలసిల్లాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయాన్ని (రజబ్ అలి భవన్)ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఎగురవేశారు. ఇందులో భాగంగా రజబ్ అలి భవన్ కార్యదర్శి కార్యాలయన్ని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, చంద్ర సత్యం సమావేశ మందిరాన్ని ఏఐటియూసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియ్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనతంరం జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ రజబ్ అలీ కాలం నాటి రాజకీయాలకు ప్రస్తుత రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉందని పవిత్రమైన రాజకీయాలు నేడు అపహాస్యం పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. దేశంలో నరేంద్రమోడి బ్లాక్మెయిల్ రాజకీయాలకు తెరలేపారని బెదిరింపులకు పాల్పడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. మొన్న ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు వస్తాయని ప్రగల్బాలు పలికిన బిజేపికి కేవలం 240సీట్లే వచ్చాయని ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు సంఖ్యా బలం లేకున్నప్పటికీ ఏపిలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబుతో బిహార్లో సమాజ్వాద్ పార్టీ నితీష్ కుమార్తో జతకట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని దేశ చరిత్రలో నరేంద్రమోడి అతి తక్కువ ఓట్లతో గెలిచిన రెండో ప్రధానిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారని యద్దేవా చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వారికే అనుకూలంగా ఉందని అంబాని అదానీలకు కావాల్సిన రీతిలో పద్దును తీర్చి దిద్దారని సంపన్న వర్గాల వ్యాపారవేత్తలకు జిఎస్టి 33 శాతం నుండి 22 శాతానికి తగ్గించి పేదలు వాడుకునే చెప్పులపై ఉండే 5 శాతం జిఎస్టిని 18 శాతానికి పెంచారని మండిపడ్డారు. ఇది ముమ్మాటికి పెద్దల పద్దే అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం పవిత్రమైన పార్లమెంట్ సాక్షిగా అన్ని అబద్ధాలే చెబుతున్నారని మండిపడ్డారు. రౌడీయిజం అవినీతి అహంభావం పెరిగిపోతే రాజకీయ పతనం తప్పదని తెలంగాణ ఏపిల్లో అచ్చం ఆదే జరిగిందన్నారు. తమకు ఎదురేలేదని ప్రతిపక్షాలను గౌరవించకుండా తూలనాడిన కేసిఆర్ జగన్ను ప్రజలు ఇంటికి పంపారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీకి అడుగుపెట్టకుండా కేసిఆర్ చేస్తే ఇప్పుడు సీన్ తిరగబడి కేసిఆర్ ఓ మూలకు కూర్చునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రతిపక్షాలను అగౌరవ పరిచే సాంప్రదాయాన్ని మానుకోవాలని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పిదాన్ని చేస్తోందని తీరుమార్చుకోవాలని సూచించారు. పదవులు ఎవరికీ శాశ్వతం కాదని ప్రజా తీర్పుకు ఎవరైనా కట్టుబడి ఉండాల్సిందే అని చెప్పారు. ఎలాంటి పదవులు లేకున్నా కమ్యూనిస్టులు నిత్యం ప్రజలతోనే ఉంటారని చెప్పారు. దేశంలో నానాటికీ పెరిగిపోతున్న విపత్కర పరిస్థితులను చూస్తున్న ప్రజలు ఇప్పుడిప్పుడే కమ్యూనిస్టుల ఆవసరాన్ని గుర్తిస్తున్నారని పవిత్రమైన రాజకీయ వ్యవస్థను కాపాడుకునేందుకు కమ్యూనిస్టులుగా పోరాటాలను మరింత పదునుపెట్టాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సుమారు 40 ఏళ్ల పాటు ఈప్రాంతం కమ్యూనిస్టుల కంచుకోటని తాను కొత్తగూడెం వచ్చిన తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు ఈ ప్రాంత ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి అండదండగా ఉన్నారని తెలిపారు. ఎన్నో పోరాటాలు నిర్భంధాలు జైళ్లు అనిచివేతలను తట్టుకుని నిలబడ్డామని మొదట్లో ఈ కార్యాలయాన్ని రేకుల షెడ్లో ఏర్పాటు చేసుకుని ఇప్పుడు సరికొత్త హంగులతో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని భవోద్వేగాన్ని కలిగిస్తోందన్నారు. కొత్తగూడెం నియోజవర్గంలోని ప్రతీ అభివృద్ధిలో సిపిఐ కృషి ఉందని ఇప్పుడు మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభించిందని కనీవినీ ఎరుగని రీతిలో శాశ్వత అభివృద్ధికి బాటలు వేసుకుందామని అందుకు అడుగులు కూడా పడ్డాయని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడే పార్టీల మనుగడ శాశ్వతమని తమకు పదవుల కంటే ప్రజా శ్రేయస్సు ముఖ్యమని కూనంనేని స్పష్టం చేశారు. ఇంకా ఈ సభలో సిపిఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లాల కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, పోటు ప్రసాద్, వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శీతారామయ్య, రాజ్ కుమార్ మాట్లాడారు. సిహెచ్ మాధవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, నరాటి ప్రసాద్, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, పూర్ణచంద్రరావు, సాయిబాబు, బి కేశవరావు, కంజర్ల జమలయ్య, భానోత్ గోవింద్, పోలమూరి శ్రీనివాస్, వి.పద్మజ, కే.రత్నకుమారి, ఉదయ్ భాస్కర్, ధనలక్ష్మీ, గెద్దాడి నగేష్, దీటి లక్ష్మీ పతి, బండి నాగేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, సుధాకర్, ఫహీమ్, చంద్ర పూర్ణ, చంద్ర మధు, విజయలక్ష్మీ, వివిధ పార్టీల నాయకులు ఎంవి చౌదరి, నాగసీతారాములు, కనగాల అనంతరాములు, పౌలు, కూసపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ప్రథమ వర్ధంతిని

## ఘనంగా నిర్వహించిన గుమ్మడిదల కళాబృందం

**-పాటలతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్.**

**-కళాభివందనాలతో నివాళులు అర్పించిన జన చైతన్య కళా సంస్థ బృందం.**

**అక్షర విజేత పటాన్చెరువు :** గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విట్టల్ రావు ఒక విప్లవ కవి. ఈయనకు గద్దర్ అను పేరును ప్రశ్నించే ఉద్యమం నుంచి ఉద్భవించిందినా గుర్తుగా తీసుకోవడం జరిగింది.తెలంగాణ ఉద్యమం పునరుద్ధరించడంతో గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు,నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలపటానికి ప్రారంభించాడు.బలమైన కమ్యూనిస్టు భావాజాలం ఉన్నప్పటికీ,అతను ప్రత్యేక తెలంగాణ తొలి దశ,మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగనీ పోరాటం చేసిన వ్యక్తి.భారతదేశంలోని కొన్ని కమ్యూనిస్టు భావంతో అనేక ఉద్యమాలలో కొనసాగిన వ్యక్తి ఇంతటి మహోన్నతమైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ.గద్దర్ మొదటి నుండి తెలంగాణ వాదే,నవ తెలంగాణ పార్టీ పెట్టినప్పుడు ఆ పార్టీకి గద్దర్ కూడా మద్దతు తెలిపారు.గద్దర్ పై దాడి జరిగినప్పుడు అప్పటి హెూమ్ మినిస్టర్ దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ను స్థాపించాడు.ఈయన జనవరి 31,1949 తూప్రాన్ గ్రామంలో జన్మించి తెలంగాణ ప్రజా



యుద్ధ నౌక గద్దర్గా పేరుపొంది తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రజలను భావోద్వేగాలతో అందరి మనసులను కదిలింప చేశాడు.అటువంటి అణగారిన కులాల నుండి ఎదిగిన వ్యక్తి ఆగస్టు 6,2023న మరణించిన విషయం తెలిసిందే,అదే క్రమంలో 2024 ఆగస్టు 6 నాడున ఆయన ప్రథమ వర్ధంతిని గుమ్మడిదల మండలం కేంద్రంలో ప్రజా ప్రతినిధులతో కలిసి జన చైతన్య కళా సంస్థ ఎల్లయ్య బృందం ఆయన పాడినటువంటి పాటలను స్మరించు కుంటూ నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో జన చైతన్య కళా సంస్థ బృందం సభ్యులు ముద్దంగుల ఎల్లయ్య,కృష్ణ,రవి,యాదగిరి, నాయకులు చిమ్ముల నరసింహారెడ్డి,తులసి దాస్, తుడుం శ్రీనివాస్, రమేష్, డప్పు శ్రీనివాస్, వర్తక సంఘం అధ్యక్షుడు సత్యం పాల్గొన్నారు.

## పరుగు పందెంలో రాష్ట్రస్థాయికి

# ఎంపికైన సిరసనగండ్ల విద్యార్థి



**అక్షర విజేత కొండపాక :** కొండపాక మండలం సిరసనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దబ్బెడ నితీష్ పరుగు పందెం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. సిద్దిపేట అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహించిన అండర్ 14 సంవత్సరాల కేటగిరిలో 400 మీటర్ల పరుగు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించి బంగారు పతకం అందుకున్నాడు. అలాగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెద్దివిఠల్ తెలిపారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయి. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## 15 కోట్లతో అమీన్పూర్

## నుండి వాణి నగర్ రహదారి నిర్మాణ పనులు

-అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి





**అక్షర విజేత పటాన్చెరువు :** 15 కోట్ల రూపాయల నిధులతో అమీన్పూర్ నుండి వాణి నగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డితో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణం పూర్తయితే.. అమీన్పూర్ నుండి వాణి నగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, పిజిఆర్ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# దుద్దెడ మలుపు వద్ద బోల్తా పడిన లారీ





**అక్షర విజేత కొండపాక :** కొండపాక మండలం దుద్దెడ శివారులో రాజీవ్ రహదారిపై మలుపు వద్ద లారీ బోల్తా పడింది. సిమెంట్ లోడుతో హైదరాబాద్ వైపు వెళ్తున్న భారీ వాహనం రోడ్డుకు అడ్డంగా బోల్తా పడింది. దాంతో వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. వాహనం రోడ్డుపై పడడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదు. తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి.

# బదిలీ సన్మాన మహోత్సవం



**అక్షర విజేత పెబ్బేరు :** పెబ్బేర్ ప్రాథమిక పాఠశాల పెబ్బేరు నందు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి LFL HM నారాయణ లలితమ్మ , ఆశాజ్యోతి సాధారణ బదిలీల్లో భాగంగా ఈ పాఠశాల నుండి వెళ్లినందుకు బదిలీ సన్మాన మహోత్సవాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల అభివృద్ధి కోసం పనిచేసిన కాలంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ అభినందించడం జరిగింది. అంతేకాకుండా ఈ పాఠశాలకు బదిలీపై నూతనంగా వచ్చేసిన సుమతి కి,నర్సమ్మ కి స్వాగతం తెలియజేయటం జరిగిందిఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల విద్యాశాఖాధికారి శజయ రాములు పాఠశాల LFL హెడ్మాస్టర్ సుదర్శన్ నారాయణ లలితమ్మ ఆశాజ్యోతి సుమతి నరసమ్మ దుర్గాప్రసాద్, గాయత్రి ,నాగలక్ష్మి మరియు MRC సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం

**– దుద్దెడ శివారులో కలెక్టరేట్ సమీపంలో రోడ్డు పక్కనే చెట్లపొదల్లో మృతదేహం లభ్యం**



అక్షర విజేత కొండపాక : కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారులో కలెక్టరేట్ సమీపంలో హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి రోడ్డు పక్కన చెట్లలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి శవమును మంగళవారం వెలుగులోకి వచ్చింది. సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మరణించిన వ్యక్తి మృతదేహం వయస్సు సుమారు 40 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు, ముఖం గుర్తుపట్టడం వీలు లేకుండా కుళ్ళిపోయి, దుర్వాసన వస్తుందని, మృతుడికి కొద్దిగా గడ్డం పెరిగి ఉండి ఎరుపు రంగు ఫుల్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ డ్రాయర్ కలదని తెలిపారు. మృతుడికి సంబంధించిన ఏలాంటి ఆనవాళ్లు, మరణానికి గల కారణాలు తెలియరాలేదన్నారు. గుర్తుతెలియని మృతుడి ఆచూకీ తెలుసుకొనుటకు గాను శవమును సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి భద్రపరిచినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తుపట్టినచో సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులను సంప్రదించని సూచించారు. ఏదైనా ఆచూకీ తెలిసినవారు సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 871266 7317 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

# బిచ్కుందర జోరుగా చిట్టిలు, ఫైనాన్స్ దందా

-నగదుకు హామీగా ఆస్తులు తాకట్టు పెట్టాల్సిందే

-ఆలస్యమైతే అసలుకు రెట్టింపు వసూలు

-లైసెన్సులు లేకుండా జోరుగా, సాఫీగా సాగుతున్న దందా





అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి : సామాన్యుల అవసరాలు వారికి అవకాశాలుగా మారుతున్నాయి. ఎదుటివారి ఆర్థిక ఇబ్బంది వ్యాపారంగా మారింది. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో వడ్డిదందా,ప్రైవేట్ చిట్టిల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. అత్యవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తి మించి వడ్డీ కడుతూ భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా కృంగిపోతున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. సమాజంలో చిరు వ్యాపారస్తులు, ఆటో నడిపివారు,క్యాబ్ నడిపేవారు,నిరుపేద ప్రజలు అక్రమ జీరో ఫైనాన్స్, చిట్టి నడిపే వారి చేతుల్లో పడి అప్పులు చేసి చిక్కులు కొని తెచ్చుకుంటున్నారు.డైలీ ఫైనాన్స్,వారం ఫైనాన్స్ నెలసరి వడ్డీలు ఇలా పేరు ఏదైనా వడ్డీలతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. దీనికి తోడు అనధికార చిట్టీల పాట సైతం జోరుగా కొనసాగుతుంది. చిట్టి పాట 50,000 నుండి మొదలుకొని కోట్లలో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్న అధికారికంగా ఎవరు అడిగేవారు లేరని ధైర్యంతో దందా రాయుళ్లు ఇష్టానుసారంగా వడ్డీలు వసూలు చేయడం సర్వసాధారమైంది. కట్టడం కాస్త లేటు అయినట్టయితే అధిక వడ్డీలు వసూలు చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ అక్రమ చిట్టిలు, ఫైనాన్స్ నడిపే వారిలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, పలువురు ముఖ్య వ్యక్తులు కూడా ఉన్నారు. ఇప్పటికైనా అక్రమ చిట్టి, ఫైనాన్స్ వ్యాపారుల ఆగడాలను అరికట్టి నిరుపేద మధ్యతరగతి కుటుంబాలను, చిరు వ్యాపారుల కుటుంబాలను సంబంధిత అధికారులు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# త్రాగునీరు, వర్షపు నీటిని వృధా చేయరాదు...

**– మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.**



అక్షర విజేత, శంకర్ పల్లి : త్రాగునీరు, వర్షపు నీటిని వృధా చేయరాదని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం రోజున స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 2వ రోజు మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవధారమైన నీటిని వృధా చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

-జిల్లా ప్రత్యేక అధికారిణి,సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల సెక్రటరీ డాక్టర్ అలుగు వర్షిణి





అక్షరవిజేత బయ్యారం : స్వచ్ఛదనం పచ్చదనం ప్రత్యేక అధికారిణి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిణి,బయ్యారం మండలం కొత్తపేట గ్రామం,మహబూబాబాద్ పట్టణం సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం గ్రామస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి గ్రామాలను పరిశుభ్రతంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయం సహాయక బృందాలు,వివో లు సంబంధిత పంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేసి గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న తీరు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కనాటి నీరు పోశారు.అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు.పాఠశాలలో తడి చెత్త పొడి చెత్త,ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అనే నాటిక ను ప్రదర్శించారు.పిల్లలతో కలిసి ఈ నాటికను తిలకించి వారికి సందేశం ఇచ్చారు.అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.గ్రామస్థాయిలో సానిటేషన్ పక్కాగా నిర్వహించాలని,అంతర్గత రోడ్ల అభివృద్ధి గ్రామాలలో ప్రతి ఇంటికి స్వచ్ఛత తో పాటు పచ్చదనం కూడా ఉండే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాలలో గర్భిణీలకు బాలింతలకు,చిన్న పిల్లలకు,అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలని,న్యూట్రిషన్ ఫుడ్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు వహించేలా అవగాహన కల్పించాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సబ్ సెంటర్ పరిధిలలో ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది నిత్యం గమనిస్తూ ఉండాలని,ప్రజల ఆరోగ్య సర్వే నివేదిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని చేపట్టిందని క్షేత్రస్థాయిలో అధికారులు నిబద్ధతతో పనిచేస్తే అందరికీ మంచి ఫలితాలు అందుతాయని ఆమె తెలిపారు. మహబూబాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించి పిల్లలతో మాట్లాడారు.పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని అందుకు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలో అందించాలని ఆమె ఉపాధ్యాయినీలకు సూచించారు.ఆడపిల్లలు అంటే ఎందులో తక్కువ కాదు అనే విధంగా అన్ని రంగాల్లో విజయం సాధించాలని,ప్రభుత్వం బాలికల విద్య కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని పిల్లలకు తెలిపారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ,స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా నిర్వహించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నామని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి అలివేలు,జడ్పీ సీఈఓ నర్మదా,డిపిఓ హరిప్రసాద్,స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి,ఎంపీడీవో దైవాధీనం,ఎంపీ ఓ చంద్ర స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ అనిత రామచంద్రన్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి : రక్షిత మంచినీటిని అందించి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. మంగళ వారము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పూడూర్ మండలం మీర్జా పూర్ గ్రామం "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల,సోమన్ గుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించినస్వచదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం ,వాతావరణ సమతుల్యానికై మొక్కలు నాటాలని, రోగాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛదనం,-పచ్చదనం" 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు . ప్రతి క్లాసు రూమ్ లో ఫ్యాన్స్ , లైట్స్ ఉండేలా చూడాలని, టైలెట్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో మిషన్ బగీరత ద్వార వచ్చే నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. ఈ సందర్బంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోసి వాటిని సంరక్షించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాష్, డి పి ఓ జయసుధ, మిషన్ బగీరథ ఇ ఇ బాబు శ్రీనివాష్,సుబ్రహ్మణ్యం, ఎం పి డి ఓ పాండు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం చేద్దాం నిరంతరం ఆదాయం పొందుదాం



అక్షర విజేత యడ్లపాడు : యడ్లపాడు మండలం లోని ఉన్నవ, చింగిసా?న్ పేట, గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ పొలాలను జిల్లా యాంకర్ రామచంద్రం మరియుజిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె అమల కుమారి. కలసి ఏ గ్రేడ్ పొలాలను,మరియు ఎటిఎం మోడల్ సందర్శించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిలో అంతర పంటల విధానం పాటించడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గి రైతుల నికర ఆదాయం పెరుగుతుందని రైతుల కు తెలియజేశారు. సాలుకి సాలు కి మధ్య బెండ, గోరు చిక్కుడు, అనుములు, పెసర, సజ్జ, కంది వంటి అంతర పంటలు చేసుకోవాలన్నారు. పత్తి వేసిన రైతు జి జ్యోతి పొలంలో పత్తిలో వేసిన అంతర పంటలను చూడటం జరిగింది. మరియు సొలసా గ్రామంలో ఉన్న పంట పొలాలను చూడటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి పాఠశాలకు నకిలీ ఆయుధాలు,పరేడు సామాగ్రి అందజేత

**-విద్యార్థులకు అందజేసిన పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పొల్కంపల్లి నరేందర్**




**అక్షర విజేత కొండపాక (కుకునూరు పల్లి) :** కొండపాక కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల క్రమశిక్షణలో భాగంగా ఫరేడు కవాతు నిర్వహించడానికి కావలసిన నకిలీ ఆయుధాలను పరేడు సామాగ్రిని దాదాపు 70 వేల రూపాయలు వెచ్చించి గ్రామానికి చెందిన పిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులలో దేశభక్తి పెంపొందించాలి అనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి నరేందర్ గారు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొగుట సిఐ లతీఫ్,కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ హాజరై విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల భవిష్యత్తులో గొప్ప పోలీస్ ఆఫీసర్లుగా ఎదుగవచ్చని అన్నారు. సైనిక్ స్కూల్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఈ పాఠశాల ఉందని కొనియాడారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని ఈ స్థాయికి ఎదిగామని గుర్తు చేశారు. పోల్కంపల్లి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జెడ్ పి హెచ్ ఎస్ కుకునూరుపల్లి విద్యార్థుల చేత పరేడ్ కవాతు నిర్వహించడానికి అన్నివేళలా సాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ జయంతి నరేందర్, సిఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

**అక్షర విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా

పిట్లం మండల తహసిల్దార్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలను వేసి ఘనంగా తమ నివాళు లను ఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం, గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో



ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు రెవెన్యూ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమృతతుల్యమైన తల్లిపాలతో శిశువుకు రోగనిరోధక శక్తి

**– గర్భిణి, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కలిగిస్తున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు**



**అక్షర విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట:శిశువు జన్మించిన గంటలోపే ముర్రు పాలు పట్టడం వల్ల దేశంలో ఏడాదికి రెండున్నర లక్షలమంది చిన్నారుల ప్రాణాలు కాపాడవచ్చని వైద్యులు తేల్చి చెప్తున్నారనిఇన్నర్‌వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. మంగళవారం పట్టణంలోని లహరి ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఆసుపత్రిలోని గర్భిణీలు,బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు సంపూర్ణ మానసిక వికాసానికి గాను రెండేండ్ల వయసు వచ్చే వరకు తల్లిపాలు తాగించాల న్నారు. . శిశువుకు జబ్బు చేసినప్పటికీ తల్లిపాలు తాగించాలి. దాని వల్ల శిశువులో రోగనిరోధక శక్తి పెరుగుతుం దన్నారు. తల్లిపాలు శిశువుకు ప్రకృతి సహజ సిద్ధమైనవి, సురక్షితమైనవి, పుష్టికరమైనవే కాక సంపూర్ణ ఆహారమని, అమృతతుల్యమైన తల్లిపాలు శిశు వుకు రోగనిరోధక శక్తి ని కలిగిస్తాయని వివరించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులు తేళ్ల సత్యంబాబు, హర్షతలకు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాష్టి ప్రమీల ఆర్థిక సహాయం స్పెషల్ బెడ్‌ను అందించారు. ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలింతలకు క్లబ్ సభ్యులు సరస్వతి, భారతి అందించిన ఆర్థిక సహకారంతో పండ్లు,రొట్టెలు అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జయలక్ష్మి, పాస్ట్ ప్రెసిడెంట్ టి రమాదేవి, పి పద్మవతి, దండా రమాదేవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సత్కరించిన లక్ష్మీపురం దేశం నాయకులు

**అక్షర విజేత, గోపాలపురం :** తమ గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కోరారు. మంగళవారం గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును స్థానిక దేశం నాయకులు ఘనంగా సత్కరించి. గ్రామ సమస్యలపై వినతి పత్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా



నాయకురాలు, మెంటేమి అమరావతి, సురేష్ తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ సత్యవతి పరామర్శ



**అక్షర విజేత మరిపెడ:-** ఇటీవల మృతి చెందిన నాలుగవ వార్డు కౌన్సిలర్ మాచర్ల స్రవంతి కుటుంబ సభ్యులను మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మంగళవారం పరామర్శించారు.కౌన్సిలర్ స్రవంతి కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుం టామన్నారు. ఆమెవెంట నాయకులు అఫ్జల్, భరత్ కుమార్,వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బాణోత్ శ్రీనివాస్, గణేష్,హతిరాం ఉన్నారు.

# పేరు పేదలది.... భూ కబ్జా వైసీపీ పెద్దలది

**-వైసీపీ నాయకుల కబ్జా కుంభకోణాల నిగ్గు తేల్చాలి**

**-భాద్యులైన వారి నుంచి భూములు స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు అందించాలి**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**అక్షర విజేత చిలకలూరిపేట :** వైసీపీ పాలనలో కొనసాగిన భూకబ్జాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వం భాద్యులైన వారి నుంచి భూములు స్వాధీనం చేసుకొని అర్హులైన పేదలకు అందించాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ 'గత వైకాపా పాలనలో మండలానికో భూకుంభకోణం జరిగింది. వైకాపా నేతలు, కొందరు అధికారులు కుమ్మక్కై ఆన్‌లైన్లో పేర్లు మార్చేయడం, రికార్డులను తారుమారు చేయడం వంటి అక్రమాలు చేశారు. గ్రీవెన్స్‌లో ఈ తరహా సమస్యలే 90 శాతం వచ్చాయి' అని సీఎం చంద్రబాబునాయుడు సైతం భూకబ్జాలపై స్పందించారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధి లేకున్నా.. నాయకులు మాత్రం ఇష్టారాజ్యంగా కబ్జాలతో కాలం గడిపారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకుల కబ్జా కుంభకోణాల నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు.



## పేరు పేదలది.... భూ కబ్జా వైసీపీ పెద్దలది

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో భూకబ్జాలు, విలువైన స్థలాల అన్యాక్రాంతం, అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుల పేరుతో అక్రమాలు, సహజ వనరుల దోపిడీ వంటి అంశాలపై ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంలో కళ్లకు కట్టినట్లు వెల్లడయ్యాయని వివరించారు. గత ప్రభుత్వం హయాంలో సహజ వనరులు దోపిడీ చేశారని. అడవులను కూడా ధ్వంసం చేశారని, భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని ధ్వజమెత్తారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో భూదోపిడీకి కుట్ర పన్నారని ఆరోపించారు. వైసీపీ పాలనలో అక్రమాలు, ఆక్రమణలకు కొదవే లేదని, అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరించారని వెల్లడించారు. . జలవనరులు, పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, దేవాదాయ.. ఇలా అన్ని శాఖల భూములను కబ్జా చేశారని మండి పడ్డారు. అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పించేలా నాటి ప్రభుత్వం చేసిన చట్టంతో వైసీపీ పెద్దలు గద్దల్లా పేదల భూములు స్వాహ చేశారని వెల్లడించారు.సాగు భూముల్లో అక్రమ లేఔట్?లు వేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయేతర భూములుగా మార్చేసుకున్నారని తెలిపారు. ఇళ్ల పట్టాలు, వ్యవసాయ భూముల పంపిణీకి లబ్ధిదారుల ఎంపికలోనూ, వైసీపీ నాయకులు జోక్యం చేసుకునేవారని అధికారులే స్పష్టం చేశారని పేర్కొన్నారు. వర్షాలకు నీటమునిగే ఆవ భూములను సేకరించారని, ఇళ్ల పట్టాలకు అనుకూలం కాని వీటికి అధిక మొత్తంలో పరిహారం చెల్లించారని ,ఈ మొత్తాన్ని రైతులకు చెల్లించకుండా మధ్యవర్తులు వాటాలు తీసుకున్నారని ఆరోపించారు. వైసీపీ హయాంలో జరిగిన భూకబ్జాలపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు.

# చెట్ల కుండీల ? ఇవి లేక చెత్తకుండీలా ?

**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణ పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో 167వ జాతీయ రహదారిపై రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ పై చెట్లను పెంచడానికి చెట్ల కుండీలను ఏర్పాటు చేశారు. కానీ చెట్ల కోసం ఏర్పాటుచేసిన కుండీలు చెత్త కుండీలుగా వాడుకుంటు న్నారు. ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చదనానికి ఎన్నో కోట్ల రూపాయల ఖర్చు పెడుతున్న అధికారుల నిర్లక్ష్యం ద్వారా మరికల్ పట్టణంలో చెట్ల కుండీలు, చెత్తకుండీలాగా వాడుకుంటున్నారు. కనుక ఇప్పటికైన సంబంధిత అధికారులు





చొరువ తీసుకొని 167వ జాతీయ రహదారిపై చెట్ల కోసం ఏర్పాటు చేసిన కుండీలో మొక్కలను నాటేల చర్యలు తీసుకోవాలని, ప్రజలు కోరుతున్నారు.

# సమాజంలో మార్పు పోలీస్ ద్వారానే జరుగుతుంది

### -గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, గోపాలపురం :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి. ఎస్సైగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న కశ్రీ శ్రీహరి రావు అభినందన సభ దేవరపల్లి సర్కిల్ కార్యాలయంలోపోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండలంలో తన అమూల్యమైన సేవలను అందించారని అన్నారు. శ్రీహరి రావు బదిలీ అయిన స్థానంలో కూడా తన సమగ్ర సేవలు అందించాలని సూచించారు. బదిలీపై వెళుతున్న ఎస్సై శ్రీ హరిరావు మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాలుగా విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు. పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఎస్ఐ శ్రీహరి రావును దుస్సాలువతో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎస్సై కే సతీష్ కుమార్, దేవరపల్లి పోలీస్ స్టేషన్, సిబ్బంది పలువురు నాయకులు సన్నిహితులు,మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్,స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహణ




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా ఆస్పత్రిలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి మెయిన్ గేట్ నుండి మాతా శిశు ఆసుపత్రి వరకు మెడికల్ స్టూడెంట్స్ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిపాల ప్రాధాన్యత కోసం చిన్న డ్రామా నిర్వహించి మాతా శిశు ఆసుపత్రిలో గల గర్భవతులకు, చిన్నపిల్లల తల్లులకు అవగాహన నిర్వహించారు. నేటి కంప్యూటర్ యుగంలో పిల్లలు పుట్టగానే తల్లిపాలు పట్టమని డాక్టర్స్ అలాగే ప్రభుత్వ యంత్రాంగం ప్రచారం ద్వారా ప్రజలకు ఎంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తమ అందం పోతుందేమో అని పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుండా డబ్బ పాలు పడుతూ తన అందాన్ని రక్షించుకోవడం కోసం కొంతమంది తాపత్రయపడతా ఉంటారు వారి ప్రయత్నాలు పుట్టిన పిల్లల పైన ప్రభావం పడుతుందని, వారికి తెలిసి కూడా ఇలా చేయడం ఎంతవరకు మంచిదని వంద డాలర్ల కొచన్ మార్క్ అందుకే ఈరోజు నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాలు పట్టిన పిల్లలు, డబ్బ పాలు తాగించిన పిల్లల మధ్యన తేడా ఏంటి అనేది అవగాహన కార్యక్రమంలో స్పష్టంగా తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు అప్పుడప్పుడు ఆసుపత్రులలో ప్రదర్శన చేస్తే అవగాహన వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని అక్కడున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టూడెంట్స్, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్స్ పాల్గొని తల్లిపాల ప్రాధాన్యత మీద అవగాహన చేశారు.

# పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు పెండింగ్ బిల్స్ వెంటనే క్లియర్ చేయాలి




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** నర్సాపూర్ మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడారు. ఎంతో కాలంగా ఆగిపోయిన ప్రమోషన్లు, బదిలీలను పూర్తి చేసి, పాఠశాలల్లో పారిశుధ్య కార్మికుల నిర్వహణకు గ్రాండ్స్ విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను, బిల్స్ ని వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి జూనియర్ లెక్చరర్ గా, ఎంఈఓ, డిప్యూటీ ఈవోలు, డీఈవోలు గా పదోన్నతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ నర్సాపూర్ మండల శాఖ బాధ్యులు లక్ష్మీనారాయణ, సామ్యా నాయక్, లాలూ సార్, వీరేశం, ఆంజనేయులు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనం



**అక్షర విజేత పిట్లం. :** స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ ఏడి లక్ష్మీ ప్రసన్న , మరియు బోల్లక్పల్లి మద్దెల చెరువు గ్రామాలకు ఇన్చార్జి గా స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తున్న దేవి సింగ్ ఎంఈఓ బోల్లక్ పల్లి గ్రామపంచాయతీ, మరియు బండపల్లి గ్రామపంచాయతీ గ్రామాలను సందర్శించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో శానిటేషన్ మరియు వాటర్ ట్యాంక్ లో క్లోరినేషన్ మొదలైన పనులను పరిశీలించారు. ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీలను తనిఖీ చేశారు. గ్రామాలలో పరిశుభ్రత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్వాడి, పాఠశాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సెక్రెటరీ లు, గ్రామ పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

### మరికల్ మండల తాహసిల్దార్ జమీల్



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో మంగళవారము తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ జమీల్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు, వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ జయశంకర్ తన విద్యార్థి దశ నుండే ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించారని అన్నారు.తెలంగాణ ఏర్పాటుకు ఎన్నో విధాలుగా కృషిచేసిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శప్రాయమని తాసిల్దార్ గుర్తు చేశారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు కోరుకున్న బంగారు తెలంగాణ దిశగా ప్రయాణించే విధంగా యువత ప్రాతినిధ్య వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు, జూనియర్ అసిస్టెంట్ చరణ్, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, శ్రీశైలం, కంప్యూటర్ రవి, శ్రీకాంత్, కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ, బాలికల, బాలుర ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాల ఆక్స్ఫర్డ్, నోబుల్ టాలెంట్, రెయిన్బో, రిషి హై స్కూల్, శ్రీ భారతి, పిసిఏంజిల్స, శ్రీ వాణి హై స్కూల్, నోబుల్ టాలెంట్, గౌతమ్ మోడల్ హై స్కూల్, వెంకట సాయి హై స్కూల్, పాఠశాల మండల పరిధిలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, శాఖలకు సంబంధించిన అధికారులు, అధికారిక బృందం, జయశంకర్ జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు.

### వడ్డెపల్లి లో రుణ మాఫీ కాలేదని

# బ్యాంకు ముందు రైతుల ఆందోళన

- -నాయినేని తిరుపతిరావు కి రుణ మాఫీ కాలేదని ఆ రైతు ఆవేదన
- -వడ్డెపల్లి బ్యాంకు పరిధిలో దాదాపు 14 గ్రామాల లకు చెందిన ప్రజలకు అనేక అవస్థలు
- -ప్రతి రోజు 30 మంది రైతులకు మాత్రమే టోకెన్లు ఇచ్చే విధానం సరైనది కాదు
- -బ్యాంకులో ప్రత్యేక కౌంటర్లు తెరిచి త్వరితగతిన లోన్లు మంజూరు చెయ్యాలి
- -మంజూరు అయిన నగదు ను ఖాతాల్లో వెంటనె జమ చెయ్యలి




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండల పరిధిలోని వడ్డేపల్లి మంజీర గ్రామీణ వికాస్ బ్యాంక్ లో ఖాతాదారుడైన నాయినేని తిరుపతిరావు కి రుణ మాఫి కాలేదని ఆ రైతు ఆవేదన చెందాడు. తాను వడ్డేపల్లి బ్యాంకులో గత 2018 నుండి క్రాప్ లోను తీసుకుంటున్నానని తనకు అర్హత ఉన్నా ఎందుకు లోను మాఫి కాలేదో తెలియడం లేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షలు రైతు రుణమాఫీ కింద ఆర్థిక సాయం అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చాలా మంది కి రైతులకు రుణమాఫీ కాకపోవడం విడ్డూరం. రైతు తిరుపతి రావు కి 104868 రూపాయలు రుణమాఫీ రాలేదని అన్నారు. గత మూడు రోజుల నుండి బ్యాంకు వద్ద పడిగాపులు కాస్తున్న పట్టించుకునే నాధులే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా రుణ మాఫి అయిన రైతులు తిరిగి లోన్లు తీసుకోవడానికి బ్యాంకుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వస్తుంది. వడ్డెపల్లి బ్యాంకు పరిధిలో దాదాపు 14 గ్రామాల లకు చెందిన ప్రజలు ఖాతాదారులుగా ఉండి తమ ఆర్థిక లావాదేవీలు జరుపుతున్నారు. కానీ బ్యాంకు సిబ్బంది ప్రతి రోజు 30 మంది రైతులకు మాత్రమే టోకెన్లు ఇచ్చి లోన్లు మంజూరు చేస్తున్నారు. పంటలు వేసే సమయంలో బ్యాంకు ముందు పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకులో మరికొన్ని ప్రత్యేక కౌంటర్లు తెరిచి త్వరితగతిన లోన్లు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. లోను మంజూరు అయిన కాని నగదు ఖాతాల్లో జమ చెయ్యడానికి కూడా బ్యాంకర్లు 15 రోజులు సమయం పెట్టడం సరైనది కాదని అన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న

### -హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు జరిపారు. పంచాయతీ సెక్రెటరీ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హత్నూర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వరిగుంతం కృష్ణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమంలో నైజాం పరిపాలనలోనే తెలంగాణ కోసం నీళ్లు నిధులు నియామకాలకు మన తెలంగాణ మనకు రావాలని మొట్ట మొదటిసారిగా పని చేసిన నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. మన తెలంగాణ బిడ్డల కోసం ఆయన ఎన్నో పోరాటలు జరిపాడని క్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లకొండ సాయిలు, లక్ష్మణ్, దుర్గరాజు, సువర్ణ, నాగమణి, అంగన్వాడీ, టీచర్ విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి167పై వెలుగని లైట్లు

### -కురువ గేరి ప్రాంతంలో వీధిలైట్లు 4 నెలల నుండి వెలగట్లేదు,పట్టించుకోని అధికారులు

**అక్షర విజేత:మరికల్/ధన్వాడ:** మరికల్ మండల కేంద్రం మీదిగా 167వ జాతీయ రహదారి వెళుతున్నది. ఇట్టి జాతీయ రహదారిపై మరికల్ పెట్రోల్ బంక్ సమీపము దగ్గర నుండి కురువ గేరి వరకు సెంట్రల్ లైట్లు వెలగడం లేదు. లైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతం అంధకారంగా మారింది. ఆ ప్రాంతం నుంచి వెళ్లే ప్రయాణికులు, టీ కొట్టు యజమానులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు, కురువ గేరి జాతీయ రహదారిపై 4 నెలల నుండి వీధిలైట్లు వెలగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత జాతీయ రహదారి శాఖ మాత్రం పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి అధికారులు



లైట్లు వెలుగని దగ్గర కొత్త లైట్లు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలి



**అక్షర విజేత వాజేడు ములుగు జిల్లా :** బీసీ కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్'ను అమలు చేయాలి.ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు.అచ్చునూరి కిషన్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్'ను అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, అలాగే రాష్ట్ర జనాభాలో అత్యధికంగా 66 శాతం ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కేటాయించి బీసీ'ల ఆత్మగౌరవాన్ని నిలబెట్టెలా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

1993 ఆగస్టు 14న ఏర్పాటైన బీసీ కమిషన్. కానీ ఆనాటి కాలం నుంచి నేటి వరకు బీసీ'లు ఓటర్లుగానే మిగిలిపోతున్నారే తప్ప.! రాజ్యాధికారంలో, అభివృద్ధి'లో, అన్ని రంగాల్లో అమడ దూరంలో ఉండడం అగ్రకుల పాలకుల పెత్తనమే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు..!! అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటులో బీసీ యువత, ప్రజలు, ఓటర్ల పాత్ర వెలకట్టలేనిది. కావున కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్'ను వెంటనే అమలు చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ'లకు అత్యధిక స్థానాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని కిషన్ ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన దర్శనీకుడు

**-ప్రొ.జయశంకర్ సార్ ఆశయాలు విస్మరిస్తే మరో ఉద్యమం తప్పదు..**

**- తాండూరు జనసమితి ఇంచార్జ్ సాంబురు సోమశేఖర్.**



**అక్షర విజేత, తాండూరు :** ప్రొ. జయశంకర్ సార్ 90వ జయంతి సంధర్బంగా ఇందిరా చౌక్ లోని జయశంకర్ సార్ విగ్రహం వద్ద తెలంగాణ జన సమితి, ప్రజాసంఘాలు,ఆర్టీసీ జేఏసీ,విద్యావంతుల వేదిక, ఉద్యమకారుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్బంగా మునిసిపల్ కౌన్సిలర్, టి జి ఎస్ ఇంచార్జ్ సాంబురు సోమశేఖర్లి మాట్లాడుతూ 1969 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితం త్యాగం చేసిన వ్యక్తి ప్రొ. జయశంకర్ సార్ అని, గత ప్రభుత్వం ఆయనను విస్మరించింది, ఇప్పటి ప్రభుత్వం ఆయన జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషకరం అని, కానీ ఆయన జీవిత చరిత్ర యువకులకు, విద్యార్థులకు చేరేవిధంగా జయంతి నాడు కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుండేది అని ఆయన అభిప్రాయపడ్డారు, జయశంకర్ సార్ ఆశయాలు విస్మరిస్తే మరో ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఉద్యమకారుడు,విద్యావేత్త రంగారావు గారు మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం స్ఫూర్తిదాయకం అని, నేడు ప్రజాయుద్ధ నౌక గద్దర్ గారి వర్ధంతి కూడా అని, గద్దర్ గారి విగ్రహం తాండూరులో ఏర్పాటుకు తన సహకారం ఉంటుంది అని ఆయన తెలిపారు. అధ్యాపకులు తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం ఏ తరం కోసమైతే త్యాగం చేసారో ఆ తరానికి ఆయన జీవిత చరిత్ర తెలియాల్సిన అవసరం ఉంది అని, ఆయన ఆశయాల అనుగుణంగా తెలంగాణ పునర్నిర్మాణంలో అందరం భాగం కావాలని ఆయన కోరారు. సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ ఆశయాల అనుగుణంగా అణగారిన వర్గాలకు,కార్మిక, కర్షకులకు న్యాయం జరగాలని ఆకాంక్షించారు. ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి ప్రభుత్వం పాటుపడి జయశంకర్ సార్ ఆశయాల అనుగుణంగా ప్రజాస్వామిక తెలంగాణ నిర్మించాలి అని ఆయన కోరారు. ఎన్ ఎస్ యు ఎల్ నాయకులు అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు జయశంకర్ చరిత్ర చేరే విధంగా ప్రభుత్వం ర్యాలీలు, సమావేశాల రూపంలో కార్యక్రమాలు నిర్వహించాలి అని కోరారు. ఆర్టీసీ నాయకులు శ్యామసుందర్ మాట్లాడుతూ జయశంకర్ జీవితం నేటి తరం ఆదర్శంగా తీసుకొని సమాజ అభ్యున్నతికి తోడ్పడాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాకారులు బలరాం బృందం పాటలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు అంజిలయ్య,మోదీన్, తెలంగాణ జనసమితి నాయకులు గౌరీ,జగప్ప, ఆదిత్య సందీప్,విద్యావంతుల వేదిక నాయకులు జీలకర్ర రవీందర్, అధ్యాపకులు రాజశేఖర్, హమాలి నాయకులు భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం యొక్క స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ఒక నాటకం



**అక్షర విజేత జడ్చర్ల:** తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీని పక్కదో పట్టించడానికి గాను స్వచ్ఛదనం పచ్చదనం అనే ఒక కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ యొక్క స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో ఊరికి ఊరే రోడ్ల నిండా వర్షపు నీరు నిలిచి దోమ కాటుకు ఊరు మొత్తం చికెన్ గున్యా ప్రబలుతున్న పది రోజుల క్రితం ఒకసారి బ్లీచింగ్ పౌడర్ చల్లి చేతులు దులుపుకున్నటువంటి ఈ అధికారుల దృష్టికి ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మురికిమయమైన రోడ్ల పై వరి నాట్లు నాటి ఈ యొక్క రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి తేవడం జరుగుతున్నది కావున అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతల మయమైనటువంటి రోడ్లను పూడ్చి రోడ్లపై నీరు నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మిడ్జిల్ మండల శాఖ డిమాండ్ చేస్తుంది ఇట్టి నిరసన కార్యక్రమంలో ఎన్ రాజేశ్వర్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు బూత్ అధ్యక్షులు పట్నం జంగిలయ్య బీర్ల చంద్రశేఖర్ మరియు వడ్డే బాలు అరవిందు యాదయ్య నవీను రాములు రాఘవేందర్ శేఖర్ చింటూ గ్రామ మహిళలు ఇట్టి నిరసన కార్యక్రమం లో పాల్గొనడం జరిగినది.

# హిందూ స్మశాన వాటికకు బెంచిల వితరణ

**అక్షర విజేత పిట్లం :** పిట్లం మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కీర్తిశేషులు మండలి ప్రశాంత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబీకులు హిందూ స్మశాన వాటికకు బెంచీలు వితరణ చేశారు .



# టేక్మాల్ లో ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు



**అక్షరవిజేత,టేక్మాల్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్రను పోషించారని విఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప అన్నారు. అనంతరం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ 90వ జయంతి వేడుకలు మంగళవారం నాడు టేక్మాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి మండల బీఆర్ఎస్ నాయకుల మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ కీలక పాత్రను పోషించారని కొనియాడారు. ప్రొఫెసర్ గా, కాకతీయ విశ్వ విద్యాల యం ఉప కులపతి గా విద్యాభివృద్ధికి జయశంకర్ అందించిన సేవలు ఎనలేని వని అన్నారు.అంతకు మించి ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ళు, నిధులు,నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి తెలంగాణా ఉద్యమానికి శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుడు జయశంకర్ అని అభివర్ణించారు.తెలంగాణా రాష్ట్ర సాధనలో ప్రధాన భూమికను పోషించిన జయశంకర్ తెలంగాణ ప్రజల హృదయాల్లో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్, మాజీ ఎంపిటిసి కమ్మరి సిద్దయ్య, ఎల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ సంద్రు సత్యనారాయణ , జిల్లా ఎస్టీ సేల్ నాయకులు రమేష్ నాయక్,బొబ్బిడి సుధాకర్ ,యాదయ్య , రమేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుభాష్, కళాశాల అధ్యాపకులు, నాయకులు మల్లేశం ,సాయిలు మహేందర్ ,సత్యం ,జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## పిల్లలతో సహా గల్లీలో బోల్తాపడ్డ

# స్కూల్ బస్సు తప్పిన పెను ప్రమాదం



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో మణికంఠ హిల్స్లో ఉన్న పయనీర్ కాన్సెప్ట్ హై స్కూల్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. విద్యార్థులను ఎక్కించుకోవడం కోసం బస్సును వంపుగా ఉన్న ప్రాంతంలో డ్రైవర్ నిలిపి ఉంచాడు.

స్కూల్ అయిపోగానే రోజూలానే చిన్నారులు బస్సు ఎక్కారు. బస్సు వంపులోకి మెల్లిగా కదిలి ముందు నిలిపిన కారును, విద్యుత్ స్థంభాలను ఢీ కొని పక్కకు ఒరిగిపోయింది.

ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. పెను ప్రమాదమే తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులకు ఏం కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అలాంటి వంపుగా ఉన్న ప్రాంతంలో బస్సును నిలిపి ఉంచినందుకు డ్రైవర్పై స్కూల్ యాజమాన్యం మండిపడింది. డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత బోనకల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రను విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామకృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ సాధించడంలో జయశంకర్ చేసిన కృషిని మరువ లేమని, ఆయన జన్మదిన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి గౌరవించిందని మాట్లాడుతూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా కళాశాల సిబ్బంది, విద్యార్థులు జయశంకర్ చిత్రపటాన్ని పూలమాలతో అలంకరించి అభిషేకించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ కు నివాళి



**అక్షర విజేత జుక్కల్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలోని శాఖ గ్రంధాలయం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పూల మాలవేసి నివాళులర్పించారు మలిదశ ఉధ్యమంలో మీరే మా సారథి మీ అడుగు జాడలలోనే మా అడుగులు పుట్టుక మీది..చావు మీది.. బతుకంతా తెలంగాణాది అంటూ అంజలి ఘటించి చిత్రపటానికి పూలమాల వేశారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన తెలంగాణ కోసం చేసిన కృషి, త్యాగాన్ని గ్రంధాలయ సిబ్బంది స్మరించుకున్నారు. తొలిదశ నుం చి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన భావజాల వ్యాప్తి, దశాబ్దాలపాటు సాగిన ఉద్యమంలో వా రు అందించిన పోరాటస్ఫూర్తిని కొనియాడారు. వారి అడుగుజాడల్లో తాను మలిదశ ఉద్యమానికి సారథ్యం వహించి, చివరి దాకా శాంతియుత పద్ధతిలో, పార్లమెంటరీ పంథాలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం సిబ్బంది స్థానికులు పాఠకులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత :జడ్చర్ల :** తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక వైద్యా అధికారి డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ జయ శంకర్ తెలంగాణా సిద్ధాంత కర్త,అని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కు ఆయన పాత్ర గొప్పది అని కొనియాడారు. కార్యక్రమములో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు



**అక్షరవిజేత,రంగారెడ్డి జిల్లా బ్యూరో:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి సార్ ఆధ్యక్షతన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకల సందర్భంగా జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ పుట్టుక నీది ,చావు నీది ,బతకంతా తెలంగాణది అంటూ మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి మూల విరాట్ జయశంకర్ అనో పేర్కొన్నారు.తెలంగాణ కోసం తన జీవిత సర్వస్తాన్ని అర్పించేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ సార్ అని జేఏసీ చైర్మన్ సదానందం గౌడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు,మల్లేష్ ,బాల్ రాజ్ , శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు..

## శివ్వంపేటలో జిల్లా ప్రత్యేక అధికారిని భారతి హెూళికేరి, కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటన.



**అక్షర విజేత ,శివంపేట.:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామంలో జిల్లా ప్రత్యేక అధికారిని భారతి హెూలికేరి, కలెక్టర్ రాహుల్ రాజ్, మంగళవారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం పై ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం స్వచ్ఛ ధనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శివ్వంపేట మండలంలో భారతి హెూళికేరి, కలెక్టర్ రాహుల్ రాజ్, హాజరయ్యారు. అనంతరం జిల్లా ప్రత్యేక అధికారిని భారతి హెూలీ కేరి, మాట్లాడుతూ . పారిశుద్ధ్య నివారణ పచ్చదనం పెంపు లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు ఐదు నుండి తొమ్మిదవ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , పిలుపునిచ్చారు. వ్యాధుల నియంత్రణలో జిల్లా పనితీరు మెరుగ్గా ఉందని భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు, స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ,మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్, తహసిల్దార్ శ్రీనివాస చారి, ఎంపిడిఓ నాగేశ్వర్ గుప్తా, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీ లోస్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హెూలికేరి



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారి భారతి హెూలీకిరి నర్సాపూర్ పట్టణంలోని వివిధ వార్డులలో తిరిగి మంచినీటి సమస్య కోసం అలాగే వార్డుల్లోని మురికి కాలువలను చూసి మున్సిపల్ అధికారులను అడిగి క్లీనింగ్ విషయంలో జాగ్రత్తలు వహించాలని ,మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ కు సూచనలు చేశారు. మూడో వార్డులోని రాయరావు చెరువు ప్రాంతం, తూప్రాన్ రోడ్ లో కోమటికుంట ప్రాంతాలను ఆమె పరిశీలించారు. నర్సాపూర్ లోని నాలుగో వార్డ్ లో రక్షిత మంచినీటి నాణ్యతను పరిశీలించారు. అనంతరం హనుమంతపూర్ గ్రామంలో పచ్చదనం – స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జైత్రామ్ నాయక్, నర్సాపూర్ కౌన్సిలర్లు ఇస్రాత్ సిద్ధికి, ఎరుకల యాదగిరి, రామ్



చందర్, మేనేజర్ వి మధుసూదన్, పురపాలక సంఘం అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం లో పాల్గొన్న కూటమి నాయకులు.



**అక్షర విజేత కోటనందూరు.** : కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం, బొద్దవరం గ్రామంలో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు ఆదేశాల మేరకు ఎన్డీఏ కూటమి సభ్యులతో కలిసి బిజెపి నాయకులు అమ్మ కోసం ఒక చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణం కలుషితమై అనేక రకాల రోగాలకు కారణం అవుతుందని బిజెపి చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల ప్రతి వ్యక్తి ఒక మొక్కను పెంచినా కాలుష్యాన్ని నివారించవచ్చనీ, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా మండల వ్యాప్తంగా గ్రామాలలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని అమ్మ కు ఒక చెట్టు కార్యక్రమంలో బొద్దవరం గ్రామంలో మొక్కలు నాటారు. జాతీయ ఎన్డీఏ కూటమి ఆదేశాల మేరకు ఈ నెల తొమ్మిదో తేదీ నుండి 15వ తేదీ వరకు భారతదేశంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ సార్వభౌమత్వాన్ని తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులే విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు లాలం లోవరాజు, మానెల్లివెంకటరమణ,లవుడుశ్రీనివాస్, కాబోలు సత్యనారాయణ, బొద్దవరం బిజెపి నాయకులు తంగేటి నాగ సత్యనారాయణ, సుర్ల రమణ , ఎల్లపు వెంకటరమణ, ఆడారి వీర అప్పలనాయుడు, టిడిపి నాయకులు ఆడారి వెంకటరమణ, గెద్దం కొండయ్య నాయుడు, దొడ్డి రమణ, ఆడారి గంగాధర రామారావు , ఆరుగుల నాని, నందిక దేవత, వేగి నూకరాజు యల్లపు లోవ ఏరికినాయుడు, వేగి రాము, సూరిశెట్టి అభిషేక్, టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ క్యూ న్యూస్ రిపోర్టర్ కు ఓ దొర బెదిరింపు ఫోన్ కాల్

**-దేకింగె రమణ రెడ్డి కోన్ హై ఆప్కూ దికానేకె బాత్ తూ కైస పిర్థ దేక్తా**

**-దళిత మహిళకు జరిగిన అన్యాయం పై క్యూ న్యూస్ లో వార్త రాసినందుకు బెదిరింపు**




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లా చిలప్ చెడ్ మండలం లోని గంగారం గ్రామానికి చెందిన దళిత మహిళ శకుంతలకు జరిగిన అన్యాయం పై క్యూ న్యూస్ లో వార్త రాసినందుకు ఒక దొరకు కోపం వచ్చింది. గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్న చందంగా ఉంది ఆ దొరగారి రుసరుసల తీరు. అసలు విషయం ఏమిటంటే గంగారం గ్రామానికి చెందిన దళిత మహిళ శకుంతల వద్ద 75 వేలు తీసుకున్నాడు దొర ఇర్ఫాన్ పటేల్. తనకున్న భూ సమస్యను పరిష్కారం చేస్తానని 75 వేలు తీసుకొని సహాయం చేయక పోగా తీసుకున్న డబ్బులు వెనక్కి ఇవ్వాలని అడిగితే భూకాయిస్తున్నాడని శకుంతల మీడియాని ఆశ్రయించింది. ఇట్టి విషయాన్ని క్యూ న్యూస్ రిపోర్టర్ అరుణ్ గౌడ్ ద్వారా మంగళవారం నాడు క్యూ న్యూస్ లొ ప్రసారం అయ్యింది. ఇట్టి విషయాన్ని జీర్ణించుకోలేని ఒక దొర అహంకారంతొ ఇష్టం వచ్చినట్లు పేపర్లో రాయలేనటు వంటి అసభ్యపదజాలలతొ భూతులు తిడుతూ రెచ్చిపోయాడు. సంబంధం లేని విషయంలోకి వచ్చి రమణ రెడ్డి అనే దొర దళిత మహిళకు 75 వేల రూపాయలు అప్పనంగా తీసుకొని మోసం చేసిన దొర ఇర్ఫాన్ పటేల్ కి వత్తాసు పలికాడు. దేకింగె రమణ రెడ్డి కోన్ హై ఆప్కూ దికానేకె బాత్ తూ కైస పిర్థ దేక్తా అంటూ దంకి ఇచ్చాడు. రిపోర్టర్ అరున్ గౌడ్ ని వ్యక్తిగత దూషణలతో నానా దూషణలు చేశాడు. ఈ సంఘటన పై అరుణ్ గౌడ్ చిలప్ చెడ్ పోలీసులకు పిర్యాదు చేశాడు.

## టూ వీలర్ మెకానిక్స్ ఆటో మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**-యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు గా అరవింద్ రెడ్డి**

**-సెక్రటరీ గా ఎం డి మొహిన్**

**అక్షర విజేత /ఎల్బీ. నగర్ :** మంగళవారం వనస్థలిపురంలోని ఛత్రపతి శివాజీ కమిటీ హాల్ లో వనస్థలిపురం టూ వీలర్ మెకానిక్స్ & అధ్యక్షులుగా దూదిపాల అరవింద్ రెడ్డి, సెక్రెటరీగా ఎండి మొయిన్, వైస్ ప్రెసిడెంట్ గా కె.అజయ్, ట్రెజరర్ గా నరేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారు గా దామోదర్ గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా నరసింహ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ గా నవీన్ గౌడ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా లింగస్వామి, సురేందర్ ముజీబ్, షరీఫ్,గణేష్,ఎస్. లింగస్వామి లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.తన పై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గాను సాయ శక్తుల కృషి చేస్తానని,అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని, ఈ యూనియన్ ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని తెలిపారు.



## పోలీస్ కార్యాలయంలో ఆచార్య ప్రొ. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి

అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అధికారులు, పోలీస్ సిబ్బంది జయశంకర్ చిత్రపటం వద్ద పూలను వేసి తమ నివాళులను అర్పించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్, నాన్ ముల్కీ ఉద్యమం, మలిదశ తెలంగాణా ఉద్యమం లో పాల్గొని దేశ వ్యాప్తంగా వేదికల ద్వారా తన ప్రసంగాలతో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి తెలియజేశారు అని తెలిపారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శ ప్రాయం, స్ఫూర్తిదా యకమన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మరింత మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పీ శ్రీనివాస్,ఆర్.ఐ అడ్మిన్ అనిల్, ఆర్.ఎస్ఐ లు, ఏ.ఆర్ సిబ్బంది, డీపీవో సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిది !

### -జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**అక్షర విజేత పిట్లం** : ఆరోగ్యం బాగాలేక ఆర్థికంగా చతికిల పడ్డ కుటుంబాలకు ఆర్థిక చేయూతనియ్యాలనే సదుద్దేశంతో, ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని పెట్టి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం గొప్ప వరం లాంటిదని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీకాంతరావు అన్నారు .మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జుక్కల్ నియోజకవర్గ స్థాయిలో సుమారు 66 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యం బాగోలేక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న కుటుంబాలకు ఆర్థికంగా ఊరట కలిగించాలనే ఉద్దేశంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఆరోగ్యం కోసం ఖర్చు చేసి ఆర్థికంగా చతికిల పడ్డ కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఊరట ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందిన లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ,స్థానిక ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్లం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హనుమండ్లు , మాజీ జడ్పీటీసీ మురళి గౌడ్, జుక్కల్ యూత్ నాయకులు ఇమ్రోజ్, తిమ్మానగర్ ప్రవీణ్ , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి తలపైనే ఉన్న నోటి కందని మంచి నీరు





**అక్షర విజేత రాజేంద్రనగర్** : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేటాయించిన జేఎన్యూ ఆర్ఎం,లో సుమారు 15 వందల మంది కుటుంబాలు కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. బండ్లగూడ,జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన నాటి నుండి నేటి వరకు తమకు ఎలాంటి సౌకర్యాలు కల్పిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే బీజేఎంసీ పరిధి 14 వ వార్డు లోని జేఎన్యూఆర్ఎం, వాసులకు కనీసం త్రాగడానికి గుక్కెడు నీటిని సరఫరా చేయడం లేదంటున్నారు. ఓఆర్ఆర్,సర్వీస్ రోడ్డులో పారే హిమాయత్ సాగర్ వాగులో నుండి నీటిని వాటర్ ట్యాంక్ లో తెచ్చి 15 వందలకు తమకు విక్రయిస్తున్నారని,ఒక్కో వాటర్ బాబుల్ 30 రూపాయలకు కొని త్రాగు తున్నామని అక్కడి ప్రజలు చెప్పుకొచ్చారు.
గోంతేండుతుంది గుక్కెడు నీటిని ఇవ్వమని కార్పొరేషన్, కార్యాలయం,పాలకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా తమ గోడును పట్టించు కోవడం లేదంటున్నారు.
పేరుకే కార్పొరేషన్, అభివృద్ధి మాత్రం డోల్ల అని ఎన్నికలప్పుడు వచ్చి తమ ఓట్లను దండుకుని ఇప్పుడు ముఖం చాటేశారని తీవ్ర స్థాయిలు మండిపాడుతున్నారు.

## ఓఆర్ఆర్పై ఘోర రోడ్డు ప్రమాదం..

## తల తెగిపడి వ్యక్తి దుర్మరణం







**అక్షర విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ ఓఆర్ఆర్పై ఘోర రోడ్డు మంగళవారం ఉదయం రోడ్డుపై నడుకుంటూ వెళు _న్న వ్యక్తిని వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది.
దీంతో అతడు కారు అద్దంలో ఇరుక్కుపోయాడు. అయితే కారును ఆపకుండా అలాగే కొంత దూరం లాక్కొనిపోవడంతో.. అతని తల తెగి వెనుక సీట్లో పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతుడిని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఉట్పల్లికి చెందిన తోట్ల అంజయ్యగా గుర్తించారు. కారు డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఎస్ విధానాన్ని ( కంట్రీబుటరి పెన్షన్) విధానాన్ని రద్దు చేయాలి

### -జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్



**అక్షర విజేత పిట్లం :** కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ అన్నారు. సోమవారం పిట్లం మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్టియు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ బదిలీలు, పదోన్నతులు భారీ ఎత్తున చేపట్టి టీచర్లకు న్యాయం చేశారని ,పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా అపరిశృతంగా ఉన్నటువంటి మరుగుదొడ్ల నిర్వణ విషయంలో స్కావెంజర్లను అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో శుభదాయకమని అన్నారు. ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పాఠశాలలో నెలకొన్న సమస్యల పట్ల ఉపాధ్యాయుల పట్ల విధేయత చూపి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడంలో పిఆర్టియు ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది టీచర్లు ఉంటే అందులో 80 వేల టీచర్ లు పిఆర్టియు సంఘంలో సభ్యులుగా ఉన్నారని, జిల్లా వ్యాప్తంగా 4,000 మంది టీచర్లు ఉంటే అందులో 3800 వందల టీచర్ లు పిఆర్టియు సభ్యత్వం పొంది ఉండడం గర్వకారణం అని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వానికి వివరిస్తూ, సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేసే యూనియన్ పీఆర్టియు యూనియన్ అని కొనియాడారు. అనంతరం పిట్లం మండల పిఆర్టియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బన్సీలాల్ ,కార్యదర్శిగా బోయిని నారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో టీచర్లు సంతోష్ రెడ్డి, నార్య, సుదర్శన్ రెడ్డి మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**అక్షర విజేత, శంకర్ పల్లి :** కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల వల్ల ఈరోజు మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం, మనం చేసిన పోరాటాలన్నీ జయశంకర్ స్ఫూర్తితోనే, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర ఎంతో ఉందని, జయశంకర్ ని మనం విస్మరించ వద్దని, ప్రతి సంవత్సరం ఆయన జయంతిని ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**అక్షరవిజేత, శ్రీశైలం :** శ్రీశైలక్షేత్రం లోకకల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్య స్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలుచేయబడ్డాయి. సుబ్రహ్మణ్య స్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి,కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించడం జరిగింది.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com